## ఐడీబీఐ బ్యాంక్‌లో వాటాల విక్రయానికి అక్టోబరులో ఆర్థిక బిడ్స్

ప్రభుత్వ రంగంలోని ఐడీబీఐ బ్యాంక్‌లో వ్యూహాత్మక వాటాల విక్రయాన్ని త్వరిత గతిన పూర్తి చేయటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బ్యాంక్‌లో వాటాల విక్రయానికి సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లో ఆర్థిక (ఫైనాన్షియల్) బిడ్స్‌ను ఆహ్వానించను న్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి అరుణిష్ చావ్లా వెల్లడించారు. విజయవంతమైన బిడ్డర్‌ను వచ్చే ఏడాది మార్చిలో ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఆసక్తి కలిగిన సంస్థలతో ఇప్పటికే ప్రాథమిక చర్చల ప్రక్రియ పూర్తయిందని, మూడో త్రైమాసికంలోనే బిడ్స్‌ను ఆహ్వానించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 3 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 87



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## 'స్వదేశీ' విప్లవం ప్రారంభిద్దాం

- మన దేశంలో తయారైన ఉత్పత్తులే వాడుకోవాలి
- స్థానిక వస్తువులను ప్రోత్సహించాలి
- దుకాణాలు, మార్కెట్లలో స్వదేశీ వస్తువులే విక్రయించాలి
- మన ఆర్థిక ప్రయోజనాలు, ప్రాధాన్యతల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- వారణాసి నియోజకవర్గంలో ప్రధాని పర్యటన
- రైతుల ఖాతాల్లో పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి సొమ్ము జమ

# ఒలింపిక్స్ పతకం లక్ష్యం

- స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలో అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేస్తాం
- అందుకే కొత్త క్రీడా విధానం తీసుకొస్తున్నాం
- పాలసీ అమలుకు అనుభవజ్ఞులు, నిష్ణాతులతో గవర్నింగ్ బోర్డు
- పీపీపీ పద్ధతిలో కలిసి పనిచేస్తామని వెల్లడి
- వివిధ క్రీడలకు సంబంధించి పలు సంస్థలతో ఎంఓయూలు




సూర్య హైదరాబాద్

'ఒలింపిక్స్ నిర్వహించేందుకు మన వద్ద నిధులు, వేదికలు, అన్ని వనరులు, హైదరాబాద్ నగరంలో ఉన్నాయి. కానీ ఇంతా చేసి మనం ఒక్క స్వర్ణ పతకం కూడా గెలవలేకపోతే మన ముఖం ప్రపంచానికి ఎలా చూపిస్తాం? అందుకే మున్ముందు రాష్ట్రంలో అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయాలని నిర్ణయించుకున్నాం. ఈ క్రమంలోనే కొత్త క్రీడా విధానాన్ని తీసుకొచ్చాం'అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ హెచ్ఐసీసీలో క్రీడా సదస్సు(స్పోర్ట్స్ కాంక్లేవ్) నిర్వహించింది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన చర్చాగోష్టిలో ఒలింపిక్ పతక విజేతలు అభినవ్ బింద్రా, గగన్ నారంగ్, ప్రపంచ చాంపియన్‌షిప్ మెడలిస్ట్ అంజూ బాబీ జార్జ్, మాజీ వాలీబాల్ ప్లేయర్ రవికాంత్ రెడ్డి పాల్గొని రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ఉన్న అవకాశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. పలువురు మాజీ క్రీడాకారులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త స్పోర్ట్స్ పాలసీని ప్రభుత్వం - మిగతా2లో



## 2024 లోక్‌సభ ఎన్నికలు రిగ్గింగ్‌కు గురయ్యాయి

- లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్‌పై అణు బాంబులాంటి ఆధారాలున్నాయ్
- 70 నుంచి 100 స్థానాల్లో గోల్‌మాల్‌పై అనుమానాలు
- త్వరలోనే వాటిని బయటపెడతాం.. ఆ అక్రమాల వల్లే ప్రధాన మంత్రి సీట్లో మోదీ
- కాంగ్రెస్ న్యాయవాదుల విభాగం సదస్సులో రాహుల్ గాంధీ



## మతరాజ్యంగా మార్చే కుట్ర

- బీజేపీపై సోనియా గాంధీ తీవ్ర విమర్శ
- బీజేపీ పాలనలో ఇప్పుడు రాజ్యాంగం బందీఖానాలో బంధింపబడింది
- స్వతంత్రభారతం కోసం ఏ ఒక్కరోజూ పోరాటం చేయని బీజేపీ-ఆర్ఎస్ఎస్
- రాజ్యాంగ మూలసూత్రాలను సర్వనాశనం చేసేందుకు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాయి


# బీసీలకు 32 శాతమే రిజర్వేషన్లు ఇచ్చే కుట్ర



- ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను యథాతథంగా అమలుచేయాలి
- ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ఊరుకోం
- ఇందిరాపార్కు బీసీల మహాధర్నాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- సీఎం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి: ఎన్.రాంచందర్‌రావు


సూర్య హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో ఆయా వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చూస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రతిపాదిత 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే ఇవ్వాలని అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తామంటే ఊరుకోబోమని తేల్చి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం యథాతథంగా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన బీసీల మహాధర్నాలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి, వాస్తవంగా - మిగతా2లో



## 'కాళేశ్వరం' వైఫల్యంలో బాధ్యులు వారే!

- 'కాళేశ్వరం' వైఫల్యంలో కేసీఆర్, హరీశ్, ఈటల, అధికారులు, ఇంజనీర్ల పాత్ర
- సర్కారుకు సమర్పించిన నివేదికలో జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్?
- ప్రత్యక్షంగా, పరోక్షంగా మాజీ ముఖ్యమంత్రి వల్లే బ్యారేజీల వైఫల్యం
- ప్లానింగ్, నిర్మాణం, నిర్వహణ, పర్యవేక్షణ సంబంధిత అవకతవకల్లో పాత్ర



## ఆయన చేతిలో తోలుబొమ్మ

- ఈసీని నరేంద్ర మోదీ దుర్వినియోగం చేస్తున్నారు
- రాజ్యసభలో ధన్‌ఖడ్‌నూ ప్రభుత్వం వాడుకుంది
- "భారతరాజ్యాంగం అనేది కేవలం చట్టపరమైన పత్రం కాదు.
- కాంగ్రెస్ చీఫ్ ఖర్గే విమర్శ

## దమ్ముంటే బాంబు పేల్చు

- రాహుల్ గాంధీకి రాజ్‌నాథ్ సింగ్ సవాల్
- అది పేలేటప్పుడు హాని జరగకుండా చూసుకోవాలని హితవు
- పార్లమెంట్‌లో భూకంపం సృష్టిస్తానని రాహుల్ గతంలో హెచ్చరించారు
- చివరకు తుస్సుమనిపించారు



# ఒలింపిక్స్ పతకం లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించింది. సదస్సు ముగింపు కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

**క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండదు**

'క్రీడల్లో రాజకీయ జోక్యం లేకుండా ఉండేందుకు ప్రభుత్వ%–%ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో ప్రముఖ ప్రైవేట్ కంపెనీలతో కలిసి పని చేస్తాం. స్పోర్ట్ పాలసీ అమలుకు సంబంధించి పలువురు ప్రముఖులతో గవర్నింగ్ బోర్డును ఏర్పాటు చేస్తున్నాం. ఇకపై క్రీడల్లో ప్రభుత్వ పాత్ర చాలా పరిమితంగా ఉంటుంది. రాజకీయ నాయకులు ఎవరూ ఇందులో జోక్యం చేసుకోరు. ఈ రంగంలో ఎంతో అనుభవం ఉన్న, నిష్ణాతులైన వారిని ఏరికోరి భాగస్వాములను చేస్తున్నాం. వారంతా రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తారని నమ్ముతున్నా..'అనీ సీఎం పేర్కొన్నారు.

**ముమ్ముందు క్రీడలకు ప్రత్యేక బడ్జెట్**

'పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పేలవ ప్రదర్శన చూసిన తర్వాతే నాకు రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలనే ఆలోచన వచ్చింది. చాలా కాలంగా రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ అనేదే లేదు. ఈ క్రమంలోనే కొత్త క్రీడా విధానం గురించి నిర్ణయం తీసుకున్నాం. విజన్ 2047లో క్రీడలకు ప్రత్యేక అధ్యాయం కేటాయించాం. ముమ్ముందు క్రీడలకు ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయిస్తాం. ఈ పాలసీ లైబ్రరీలో పడేసే కాగితం ముక్క కాదు. బంగారంతో గీసిన రేఖ లాంటిది..'అని రేవంత్ అన్నారు.

**హైదరాబాద్‌కు చాన్స్ ఇవ్వమని అడిగాం..**

'1956 ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత ఫుట్‌బాల్ జట్టులో 9 మంది హైదరాబాదీలే ఉన్నారు. హైదరాబాద్‌లో గతంలో జాతీయ క్రీడలు, ఆఫ్రో ఏషియన్ క్రీడలు, ప్రపంచ మిలిటరీ క్రీడలను సమర్థంగా నిర్వహించాం. అయితే గత ప్రభుత్వం పదేళ్లు క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదు. స్టేడియంలు ఫంక్షన్ హాళ్లుగా, సన్‌బర్న్‌లాంటి ఈవెంట్లకు వేదికలుగా మారిపోయాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు మేము ప్రయత్నిస్తున్నాం. 2026లో ఖేలో ఇండియా నిర్వహణ హక్కులు మనకు కేటాయించాలని, 2036లో భారత్‌లో ఒలింపిక్స్ జరిగితే రెండు క్రీడాంశాలను హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశం ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం..'అని




ముఖ్యమంత్రి తెలిపారు.

**కొరియా యూనివర్సిటీ నుంచి కోచ్‌లు**

'రాష్ట్రంలో డ్రగ్స్ వాడకంతో యువత పెడదారి పడుతోంది. అటువంటివారిని సరైన మార్గంలోకి తెచ్చేందుకు క్రీడలే తగిన మార్గమని భావిస్తున్నాం. గత ఏడాది నేను కొరియా వెళ్లినప్పుడు అక్కడ 30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ నుంచి 16 మంది ఒలింపిక్ పతక విజేతలు వచ్చిన విషయం నన్ను ఆశ్చర్యపర్చింది. ఇప్పుడే అదే యూనివర్సిటీతో జత కట్టి కోచ్‌లను తీసుకురానున్నాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ అకాడమీ కూడా త్వరలోనే ప్రారంభమవుతుంది..'అని రేవంత్ ప్రకటించారు. సిరాజ్, నిఖత్ జరీన్, దీప్తిలాంటి ప్రతిభావంతులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు ఇంటి స్థలం, నగదు ప్రోత్సాహకాలతో ప్రభుత్వం అండగా నిలిచిందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

**15 మందితో గవర్నింగ్ బోర్డు**

కొత్త స్పోర్ట్స్ పాలసీని సమర్థంగా నిర్వహించేందుకు 15 మందితో ప్రభుత్వం గవర్నింగ్ బోర్డును ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో పాటు మాజీ క్రీడాకారులు పుల్లెల గోపీచంద్, అభినవ్ బింద్రా, కపిల్ దేవ్, బైచుంగ్ భూటియా, రవికాంత్ రెడ్డి, మాజీ అధికారులు పాపారావు, ఇంజేటి శ్రీనివాస్, వ్యాపారవేత్తలు సంజీవ్ గోయెంకా, ఉపాసన కామినేని, విటా దావి, కావ్య మారన్, సి.శశిధర్ ఇందులో సభ్యులుగా ఉన్నారు.

**పలు సంస్థలతో ఎంఓయూలు**

'స్పోర్ట్ కాంక్లేవ్'లో భాగంగా వేర్వేరు సంస్థలతో ప్రభుత్వం ఎంఓయూలు కుదుర్చుకుంది. ఫుట్‌బాల్ అకాడమీ కోసం 'ఫిఫా', 'ఏఐఎఫ్ఎఫ్'లతో, ఒలింపిక్ వాల్యూస్ ప్రోగ్రామ్‌కు సంబంధించి అభినవ్ బింద్రాతో, షూటింగ్‌లో ప్రతిభాన్వేషణ, శిక్షణ కోసం 'గన్ ఫర్ గ్లోరీ'అకాడమీతో, బాస్కెట్ బాల్ క్రీడలో ప్రతిభాన్వేషణ, అభివృద్ధి కోసం 'స్పోర్ట్స్ ప్రిక్స్'సంస్థతో, క్రీడలతో పాటు చదువులో కూడా కెరీర్ మార్గనిర్దేశం చేసేలా 'హర్ స్పోర్ట్స్ కీ చాంపియన్'సంస్థతో ఒప్పందాలు కుదిరాయి. మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లేకు చెందిన 'టెన్‌విక్'సంస్థ రాష్ట్రంలోని 50 పాఠశాలల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా కూడా ఎంఓయూ కుదిరింది.

# 'కాళేశ్వరం' వైఫల్యంలో బాధ్యులు వారే!

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల వైఫల్యానికి మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రత్యక్షంగా, పరోక్షంగా బాధ్యుడని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ తన నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. అలాగే మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌తో పాటు నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్రకుమార్ జోషి, నాటి సీఎం కేసీఆర్ అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్, నీటిపారుదల శాఖ మాజీ ఈఎన్సీ (జనరల్) సి.మురళీధర్, కాళేశ్వరం ప్రాజెక్టు మాజీ ఈఎన్సీ హరిరామ్‌ల పాత్ర కూడా ఉన్నట్టుగా వెల్లడించినట్లు సమాచారం. బరాజ్‌ల ప్లానింగ్, నిర్మాణం, పనుల పూర్తి, నిర్వహణ, పర్యవేక్షణకు సంబంధించి జరిగిన అవకతవకల్లో కేసీఆర్ పాత్ర ఉందని వెల్లడించినట్లు సమాచారం.

నాడు సీఎం హెూదాలో నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో బరాజ్‌ల అంచనాల పెంపు (ప్రైస్ అడ్జస్ట్‌మెంట్), కాంట్రాక్టర్లతో ఒప్పందాల సవరణ, వారికి ఫైనాన్షియల్ గ్యారంటీల విడుదల విషయంలో అధికారులపై కేసీఆర్ ఒత్తిడి తెచ్చారని నిర్ధారించినట్లు తెలిసింది. మేడిగడ్డ బరాజ్ 2023 అక్టోబర్ 21న కుంగిపోగా, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం బుంగలు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటైన తర్వాత బరాజ్‌ల నిర్మాణంలో సాంకేతిక లోపాలతో పాటు అవినీతి ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. కాగా కమిషన్ 115 మంది సాక్షులను విచారించింది. జూలై 31న సర్కారుకు నివేదిక సమర్పించింది.

**కేసీఆర్ రెండు విధాలుగా బాధ్యుడు!**

విశ్వసనీయ సమాచారం ప్రకారం నివేదికలోని వివరాలు ఇలా ఉన్నాయి. బరాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలకు నాటి సీఎం కేసీఆర్ డైరెక్ట్‌గా, వైకారియస్‌గా బాధ్యత వహించాల్సి ఉంటుందని కమిషన్ పేర్కొంది. న్యాయ పరిభాషలో వైకారియస్ అంటే సేవకులు చేసే తప్పిదాలకు యజమాని (మాస్టర్) పరోక్ష బాధ్యత వహించడం. అంటే సహచర మంత్రులతో పాటు ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు చేసిన తప్పిదాలకు సీఎంగా కేసీఆర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని కమిషన్ పేర్కొంది. ఇక ప్రత్యక్షంగా కూడా కేసీఆర్ పలు అవకతవకలకు పాల్పడినట్టు తెలిపింది.

**ఈటల, హరీశ్‌లది బాధ్యతారాహిత్యం!**

నాటి ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ బాధ్యతలను గాలికి వదిలేశారని, కేఐపీసీఎల్ బోర్డులో ఆర్థిక శాఖ ఉన్నా పూర్తి బాధ్యతలను ఆ సంస్థకే వదిలేశారని కమిషన్ తప్పుబట్టింది. ఇక హరీశ్‌రావు ఎలాంటి జవాబుదారీతనం లేకుండా ఇష్టారాజ్యంగా ఆదేశాలు జారీ చేశారని, పరిపాలన వ్యవస్థను నిర్వీర్యం చేశారని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రుణాల సమీకరణ కోసం గత ప్రభుత్వం కేఐపీసీఎల్‌ను ఏర్పాటు చేసి అక్రమాలకు పాల్పడిందని కమిషన్ పేర్కొంది. దీనికి గతంలో, ప్రస్తుతం బోర్డులో సభ్యులుగా ఉన్న వారందరూ బాధ్యులేనని స్పష్టం చేసింది. నేరపూరిత విశ్వాసఘాతం, నిధుల దుర్వినియోగానికి వీరంతా బాధ్యులని పేర్కొంది. భారీగా ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపింది.

**ఇష్టారాజ్యంగా వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్లు!**

'మేడిగడ్డ బరాజ్ నిర్మాణం పూర్తికాక ముందే దాదాపుగా పూర్తైందని నిర్ధారిస్తూ 2019 సెప్టెంబర్ 9న బరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సబ్‌స్టాన్షియల్ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇచ్చారు. మేడిగడ్డ బరాజ్ నిర్మాణం పూర్తైందని మళ్లీ 2021 మార్చి 15న మరో సర్టిఫికెట్ ఇచ్చారు. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో లోపాలు/లీకేజీలపై నిర్లక్ష్యం వహించి అవి సైతం పూర్తైనట్టు ఆయా బరాజ్‌ల క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్లు సర్టిఫికెట్లు జారీ చేశారు..' అని కమిషన్ పేర్కొంది. ఇక బరాజ్‌ల నిర్వహణ, పర్యవేక్షణలో పూర్తిగా విఫలమైనందుకు గాను మాజీ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) బి.నాగేంద్ర రావుతో పాటు డ్యామ్ సేఫ్టీ విభాగం బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

**వాస్తవాలను తొక్కిపెట్టిన మాజీ ఈఎన్సీలు**

బరాజ్‌ల నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్లతో ఎలాంటి ఒప్పందాలు చేసుకోవాలి? లంప్‌సమ్ విధానంలో చేసుకోవాలా? టర్న్ కీ విధానంలోనా? అనే విషయంలో..మాజీ ఈఎన్సీ(జనరల్) సి.మురళీధర్, మాజీ సీఈ బి.హరిరామ్ వాస్తవాలను తొక్కిపెట్టారని కమిషన్ పేర్కొంది. నీటి లభ్యత విషయంలో నిపుణుల కమిటీ నివేదికను విస్మరించి కేంద్ర జల సంఘాన్ని (సీడబ్ల్యూసీ) తప్పుదోవ పట్టించారని వెల్లడించింది. ఇక కమిషన్ ముందు హాజరై తప్పుడు సాక్ష్యం ఇచ్చిన సీడీఓ మాజీ సీఈ ఎ.నరేందర్ రెడ్డి, సీఈ టి.శ్రీనివాస్, కాళేశ్వరం బరాజ్ మాజీ ఈఈ ఓంకార్ సింగ్‌లను కమిషన్ తప్పుబట్టింది.

**నివేదిక తొక్కిపెట్టిన జోషి..బిజినెస్ రూల్స్ ఉల్లంఘించిన స్మిత**

మేడిగడ్డ బరాజ్ నిర్మించాలనే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ నిపుణుల కమిటీ సమర్పించిన కీలక నివేదికను ఎస్‌కే జోషి తొక్కిపెట్టారని కమిషన్ పేర్కొంది. లేనిపక్షంలో బరాజ్ నిర్మాణం జరగక పోయేదని అభిప్రాయపడింది. ఇక స్మిత సభర్వాల్ బరాజ్‌ల నిర్ణయాలకు సంబంధించిన కీలకమైన ఫైళ్లను కేబినెట్ ముందుంచడంలో విఫలమయ్యారని, ఈ విషయంలో ఆమె బిజినెస్ రూల్స్‌ను ఉల్లంఘించారని పేర్కొంది.

**ఎల్ అండ్ టీకి ఆ అర్హత లేదు**

మేడిగడ్డ బరాజ్ నిర్మాణం పూర్తైందని నిర్ధారిస్తూ జారీ చేసిన సర్టిఫికెట్‌ను పొందడానికి నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీకి అర్హత లేదని కమిషన్ పేర్కొంది. బరాజ్‌లో కుంగిపోయిన 7వ బ్లాక్‌ను తన సొంత ఖర్చుతో ఆ సంస్థ పునరుద్ధరించాల్సిందేనని స్పష్టం చేసింది. డిఫెక్ట్ లయబిలిటీ కాలంలో అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో ఏర్పడిన లోపాలను గుర్తించి సరిచేయడంలో విఫలమైనందుకు ఆ రెండు బరాజ్‌ల నిర్మాణ సంస్థలూ బాధ్యత వహించాలని పేర్కొంది.

బాధ్యులైన ఇంజనీర్లు వీరే..

మోడల్ స్టడీస్ నిర్వహించకుండానే డిజైన్ల తయారీ, నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడం, థర్డ్ పార్టీతో డిజైన్లకు వెట్టింగ్ చేయించకపోవడం, నిర్వహణ, పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను నీటిపారుదల శాఖలోని పలు విభాగాల ఇంజనీర్లను కమిషన్ బాధ్యులుగా తేల్చింది. విభాగాల వారీగా వారి పేర్లను ప్రస్తావించింది..

%–% సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ నాటి చీఫ్ ఇంజనీర్
%–% తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ల్యాబ్ చీఫ్ ఇంజనీర్
%–% కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజనీర్ ఇన్ చీఫ్
%–% సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఈఈలు, ఏఈలు

## ళేశ్వరం కమిషన్ కేసీఆర్‌ను దోషిగా తేల్చింది
## పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

సంగారెడ్డి, నిజామాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో అక్రమాలపై విచారణ చేపట్టిన కమిషన్ కేసీఆర్‌ను దోషిగా తేల్చిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. జనహిత పాదయాత్రలో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా అందోలు మండలం సంగుపేట, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఆయన మాట్లాడారు. 'ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇంజినీరింగ్ అధికారుల మాటలు వినకుండా.. కేసీఆర్ అన్నీ తానై వ్యవహరించారు. దీంతో రూ.లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలైంది. సీఎం హెూదాలో 2016లో జరిగిన ఎపెక్స్ కమిటీ సమావేశంలో కేసీఆర్ తలొగ్గడం వల్లే నేడు బనకచర్ల ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. భాజపాను శ్రీరామచంద్రుడు స్థాపించలేదు. దేవుళ్ల పేరు మీద ఓట్లు అడిగే సంస్కృతి కాంగ్రెస్‌కు లేదు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మేం ఆర్డినెన్స్ తీసుకొస్తే కవితమ్మ ఎందుకు సంబరాలు చేసుకుంటోంది? బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఈ నెల 5న దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయబోతున్నాం' అని ఆయన అన్నారు. ఆర్మూర్‌లో ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే 80 శాతం హామీలు అమలు చేసింది. దేశంలో ప్రస్తుతం తెలంగాణ నమూనా ఓవైపు, విద్వేష నమూనాలు మరోవైపు ఉన్నాయి.

## బీసీలకు 32 శాతమే
## రిజర్వేషన్లు ఇచ్చే కుట్ర: కిషన్‌రెడ్డి



-మొదటిపేజీ తరువాయి

32 శాతం రిజర్వేషన్లతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల గొంతు కోసే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌నాయకులు అసత్య ప్రచారం చేస్తూ, ఢిల్లీకి వెళ్లి ధర్నా చేసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మతపరమైన రిజర్వేషన్లు తొలగించి.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామని ప్రకటించారు.

**సీఎం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**

సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ముస్లింలకు సంబంధం లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లినా రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో జంతర్ మంతర్ వద్ద నిరసన డ్రామాకు తెరలేపారని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు చీవాట్లు పెట్టాక బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తెచ్చారని అన్నారు.

**రిజర్వేషన్లు అమలు చేయకుంటే సీఎం భరతం పడతం**

రిజర్వేషన్ల పేరుతో సీఎం రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే రేవంత్‌రెడ్డి భరతం పడతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో బీసీల రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించారని, బీసీల కళ్లలో మట్టి కొట్టిన బీఆర్ఎస్‌కు ఇప్పుడు ఆయా వర్గాల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. ఎంపీ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతూ..బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243%–% ఈ (6) ప్రకారం బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని తెలిపారు. బీసీలకు మేలు చేయకూడదన్న ఎజెండాతోనే కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. 'మీరిచ్చే 42 శాతం రిజర్వేషన్లను కోర్టులు ఆపుతున్నాయా..? ఢిల్లీ ఆపుతుందా..?'అని ప్రశ్నించారు. సమావేశంలో బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, మాజీ ఎంపీలు బూర నర్సయ్యగౌడ్, బీబీ పాటిల్, బీజేపీ నేతలు యెండల లక్ష్మీనారాయణ, డా.కాసం వెంకటేశ్వర్లు, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'కాళేశ్వరం' నివేదికపై తప్పుడు రాతలు



సూర్య హైదరాబాద్

ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక పేరు మీద మీడియాలో ఇష్టమొచ్చినట్టు రాతలు రాయిస్తున్నారని, అవేవీ నిజాలు కావని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి అన్నారు. అవన్నీ సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయం నుంచి వస్తున్న తప్పుడు లీకులు మాత్రమేనని స్పష్టంచేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేలా వార్తలు రాయవద్దని కోరారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జగదీశ్‌రెడ్డి మాట్లాడారు. 'మేము మౌనంగా ఉన్నామని అనుకోవద్దు. తప్పుడు వార్తలు రాసేవారిపై కచ్చితంగా చర్యలు ఉంటాయి. అయితే, నేను కేవలం మీడియా ముసుగులో ఉన్న తెలంగాణ వ్యతిరేక స్లాటర్ హౌస్ (వధశాల)ల గురించి మాట్లాడుతున్నా. ఈ రోత రాతలను అర్థం చేసుకోవాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. కాళేశ్వరం కమిషన్ రహస్య నివేదిక ఇస్తే అందులోని అంశాలు ఈ స్లాటర్ హౌస్‌లకు ఎలా తెలిశాయి? సొంత వ్యాఖ్యానాలు చేస్తామంటే కుదరదు'అని జగదీశ్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణలో కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకొస్తారని పేర్కొన్నారు. ఏ కమిషన్ అయినా కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఎలాంటి నివేదికలు ఇవ్వలేవు అన్నారు. తెలంగాణ కోసమే కేసీఆర్ ప్రతీ క్షణం పరితపించారని, నాలుగేళ్లలోనే కాళేశ్వరం లాంటి అతిపెద్ద ప్రాజెక్టును పూర్తి చేసి తెలంగాణ రైతాంగానికి అంకితమిచ్చారని పేర్కొన్నారు. 'పోలవరం పనులు ప్రారంభించి నాలుగు దశాబ్దాలైనా ఇంకా పూర్తి చేయలేక పోయారు. కేంద్రం పోలవరంపై ఇప్పటికే రూ.30 వేల కోట్లు ఖర్చు పెట్టింది. అందులో రూ.2 వేల కోట్లు వరదల్లో కొట్టుకుపోయిన వాటి బాగుకే వెచ్చించారు. ఇప్పటికే పోలవరం మూడు సార్లు కొట్టుకుపోయింది. అలాంటిది 500 సంవత్సరాల్లో ఎపుడూ రాని విధంగా దాదాపు 38 లక్షల క్యూసెక్కులు రావడంతోనే మేడిగడ్డ బరాజ్‌లో కొంతభాగం కుంగిపోయాయి. కానీ, మోదీ, చంద్రబాబు, రేవంత్ కలిసి కేసీఆర్‌పై దుర్మార్గమైన దాడి చేస్తున్నారు' అని విమర్శించారు.

**రూ.50 వేల కోట్ల మూటల సంగతేంటి?**

దాదాపు రూ.50 వేల కోట్ల మూటలు ఢిల్లీకి సమర్పణ అని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గతంలో కాంగ్రెస్‌పై విమర్శలు చేశారని జగదీశ్‌రెడ్డి గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటీఎంగా మారిందని చేసిన విమర్శలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా పదేళ్ల కాలంలో పదిసార్లు కూడా ఢిల్లీకి వెళ్లలేదని, రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఢిల్లీ పర్యటనల్లో అర్ధశతకం పూర్తి చేశారని ఎద్దేవా చేశారు. 50 సార్లు వెళ్లినా రాష్ట్రానికి 50 పైసలు కూడా తేలేదని విమర్శించారు. 'ఢిల్లీ వెళ్లేది సంచుల పంపిణికి మాత్రమే. నిన్న సీఎం, మంత్రులు ఢిల్లీ వాటాల గురించి మాట్లాడుకున్నారు' అని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. గతంలో సోషల్ మీడియాను వాడుకుని బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు అదే సోషల్ మీడియాను చూస్తే భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. మీడియా సమావేశంలో మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు ఎన్ .భాస్కర్ రావు, రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.

# ‘స్వదేశీ’ విప్లవం ప్రారంభిద్దాం

**సూర్య వారణాసి**

స్వదేశీ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో మన దేశంలో తయారైన ఉత్పత్తులే ఉపయోగిద్దామని, స్వదేశీ విప్లవం ప్రారంభిద్దామని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక ఉత్పత్తులు కొనుగోలు చేయడం, ప్రోత్సహించడం అసలైన దేశ సేవ అవుతుందని ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ ఉత్పత్తులపై ఏకంగా 25 శాతం సుంకాలు విధించడంతో, భారత ఆర్థిక వ్యవస్థ మృతప్రాయంగా మారిందంటూ వ్యాఖ్యానించిన నేపథ్యంలో స్వదేశీ వస్తువుల ప్రాధాన్యతను ప్రధాని మోదీ ప్రత్యేకంగా చాటిచెప్పడం గమనార్హం. మోదీ శనివారం తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. రూ.2,200 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. అలాగే పీఎం%-%కిసాన్ సమ్మాన్ నిధి కింద 9.70 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమ చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచమంతటా ఆర్థిక పరిస్థితులు, దేశాల వైఖరి ఎలా ఉందో అందరూ తెలుసుకోవాలని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనిశ్చితి, అస్థిరతను ఎదుర్కొంటోందని అన్నారు. అందుకే విదేశాలు సొంత ప్రయోజనాలపైనే దృష్టి పెడుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని మనం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ క్రమంలో మన ఆర్థిక ప్రయోజనాలు, ప్రాధాన్యతల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే...

**పౌరులకు బాధ్యతలుంటాయి**

“రైతులకు, చిన్న పరిశ్రమలకు మేలు చేయడానికి, యువతకు ఉపాధి కల్పించడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ఈ విషయంలో చేయగలిగినదంతా చేస్తున్నాం. పౌరులుగా మనకు కూడా కొన్ని బాధ్యతలు ఉంటాయి. స్వదేశీ ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడాన్ని జాతీయ ఉద్యమంగా మార్చేద్దాం. మోదీ చెప్పారని కాదు. ఇది ప్రతి ఒక్క భారతీయుడి బాధ్యత. మన దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలంటే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి నాయకుడు స్వప్రయోజనాలు పక్కనపెట్టి దేశ ప్రయోజనాల కోసం పనిచేయాలి. ప్రజల్లో స్వదేశీ స్ఫూర్తిని మేల్కొల్పాలి. ప్రజలు తెలివైన వినియోగదారులుగా మారాలి. మనం ఏది కొనుగోలు చేసినా అది మన దేశంలోనే తయారైందా? అని ప్రశ్నించుకోవాలి. తోటి పౌరుల స్వేదం, నైపుణ్యంతో తయారైన వస్తువులు వాడుకోవాలి. ఇకపై మన మంత్రం ‘వోకల్ ఫర్ లోకల్’. దుకాణాలు, మార్కెట్లలో స్వదేశీ వస్తువులే విక్రయిస్తామని వ్యాపారులు, దుకాణదారులు ప్రతిజ్ఞ చేయాలి. దేశానికి సేవ చేయాలనుకుంటే ‘మేడ్ ఇన్ ఇండియా’ ఉత్పత్తులను ప్రోత్సహించండి.

**సిందూరాన్ని అవమానిస్తున్నారు**

మన శక్తి సామర్థ్యాలు ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి తెలిసొచ్చాయి. భారత్‌పై దాడికి దిగే ధైర్యం చేస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, పాతాళ లోకంలో దాక్కున్నా వెతికి మరీ అంతం చేస్తామని తెలియజెప్పాం. ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదు. మహాశివుడి రుద్ర రూపమే ఆపరేషన్ సిందూర్. మన సైనిక దళాల సాహసాన్ని కాంగ్రెస్ పార్టీ పదేపదే కించపరుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌ను తమాషా అంటూ హేళన చేస్తోంది. మన సోదరీమణులు ధరించే పవిత్ర సిందూరాన్ని అవమానిస్తోంది. పహల్గాం ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించడం నన్ను తీవ్రంగా కలిచివేసింది. నా మనసు ఆవేదనతో నిండిపోయింది. ముష్కరులపై ప్రతీకారం తీర్చుకుంటామని సిందూరం కోల్పోయిన మన బిడ్డలకు హామీ ఇచ్చా. మహాదేవుడి ఆశీస్సులతో అది నెరవేర్చా. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పరమశివుడి పాదాలకు అంకితం ఇస్తున్నా. 140 కోట్ల మంది భారతీయుల ఐక్యతే ఆపరేషన్ సిందూర్‌కు బలంగా మారింది. శివ అంటే అర్థం మంచి. కానీ, ఉగ్రవాదం, అన్యాయం తల ఎగరేసినప్పుడు శివుడు రుద్రరూపం దాలుస్తాడు.’ అని మోదీ అన్నారు.

**స్వదేశంలోనే పెళ్లి చేసుకోండి**

వివాహాల సీజన్ మొదలైంది. పండుగలు రాబోతున్నాయి. ప్రజలు కొత్తగా కొనే వస్తువులు, ఉత్పత్తులు మన దేశంలో తయారైనవే కావాలి. సంపన్నులు విదేశాల్లో వివాహాలు చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. అలాంటి వారు వివాహ వేదికను మన దేశానికి మార్చుకోవాలి. గతంలోనూ ఇలాంటి పిలుపు ఇచ్చా. ఎంతమంది స్పందించారో తెలియదు. మన ప్రతి అడుగులో స్వదేశీ అనే భావన ఉంటే అది మన భవిష్యత్తును నిర్దేశిస్తుంది. మహాత్మా గాంధీకి మనం ఇచ్చే అసలైన నివాళి ఏమిటో తెలుసా?.. స్థానిక ఉత్పత్తులు వాడుకోవడమే. సమ్మిళిత ప్రయత్నం, కృషి ద్వారానే మన దేశాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసుకోగలం.

**పాక్ నష్టపోతే ప్రతిపక్షాలకు ఏడుపెందుకో?**

‘ఆపరేషన్ సిందూర్ విజయాన్ని ప్రజలు పండుగలా భావిస్తున్న సమయంలో మన దేశంలోనే కొందరు వ్యక్తులు అది తట్టుకోలేకపోయారు. కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు. పాకిస్తాన్‌లో ఉగ్రవాదుల స్థావరాలను మన సైన్యం నేలమట్టం చేయడాన్ని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు జీర్ణించుకోలేపోయాయి. పాకిస్తాన్ భూభాగంలోని పలు వైమానిక స్థావరాలు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. ఇండియా దాడుల్లో నష్టపోయినందుకు పాకిస్తాన్ ఏడుస్తోందంటే అర్థం చేసుకోవచ్చు. మరి మన దేశంలోని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలకు వచ్చిన బాధేమిటో అర్థం కావడం లేదు. పాకిస్తాన్‌కు నష్టం జరగడం చూసి ఆ పార్టీల నాయకులు భరించలేకపోతున్నారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను ఆపరేషన్ మహాదేవ్‌లో మట్టుబెట్టాం. ఈ ఆపరేషన్ ఇప్పుడే ఎందుకు చేపట్టారని సమాజ్‌వాదీ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అంటే ఉగ్రవాదులు పారిపోయేదాకా ఆగాలా? మిమ్మల్ని ఇప్పుడు చంపాలా? లేక తర్వాత చంపాలా? అని ఉగ్రవాదులను అడగాలా? ఇదే సమాజ్‌వాదీ పార్టీ ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదులకు క్లీన్‌చిట్ ఇచ్చారు. బాంబు పేలుళ్లకు పాల్పడిన వారిపై కేసులు ఎత్తేశారు. ఇప్పుడు ఉగ్రవాదులు హతమైపోతుండడం చూసి ఆ నాయకుల కు నిద్రపట్టడం లేదు.’ అని మోదీ ఎద్దేవా చేశారు.

**మన క్షిపణులతో శత్రువుల్లో భయం**

ఇది నవ భారతం. మహా శివుడిని అరాధిస్తున్నాం. అదే శివుడు అవసరమైనప్పుడు శత్రువులను చీల్చి చెండాడడానికి కాలభైరవుడు అవుతాడు. మన స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసుకున్న క్షిపణులు, డ్రోన్లు, గగనతల రక్షణ వ్యవస్థల శక్తి ఏమిటో ఆపరేషన్ సిందూర్ ద్వారా నిరూపితమైంది. మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రువుల్లో భయం పుట్టించాయి. పాకిస్తాన్‌లోని దుష్టులు వారి కలలోనూ ప్రశాంతంగా నిద్రపోలేరు. పాకిస్తాన్ కనుక మన దేశంపై మళ్లీ దాడికి దిగితే.. ఉత్తరప్రదేశ్‌లో తయారవుతున్న క్షిపణులతో పాక్ ఉగ్రవాదులను ఖతం చేస్తాం” అని ప్రధాని మోదీ ప్రతిన బూనారు.

**మోదీకి శివలింగం బహూకరణ**

ప్రధాని మోదీ వారణాసిలో పర్యటించడం ఇది 51వ సారి కావడం విశేషం. పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానమంత్రికి చేతితో తయారు చేసిన శివలింగాన్ని బహూకరించారు. 18 అంగుళాల పొడవు, 15 అంగుళాల వెడల్పు ఉన్న ఈ శివలింగానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ముగ్గురు బనారస్ కళాకారులు తయారు చేశారు. మూడు భౌగోళిక సూచిక(జీఐ) సర్టిఫికెట్లు పొందిన మూడు హస్తకళల సమ్మేళనమే ఈ శివలింగం. మన స్వదేశీ హస్త కళాకృతులు, వస్త్రాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని కళాకారులకు, చేనేత కార్మికులకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా సూచించారు. ‘లోకల్ టు గ్లోబల్’ మన లక్ష్యం కావాలన్నారు. జీఐ గుర్తింపు లభించిన స్థానిక ఉత్పత్తులను పరిరక్షించుకోవాలని, వాటిని మరింత ప్రోత్సహించాలని కోరారు.

# 2024 లోక్‌సభ ఎన్నికలు రిగ్గింగ్‌కు గురయ్యాయి

**దిల్లీ**



ఎన్నికల వ్యవస్థలో ప్రకంపనలు సృష్టించే సమాచారాన్ని త్వరలో తాము వెల్లడించబోతున్నామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలు రిగ్గింగ్‌కు గురయ్యాయంటూ మరోసారి ఆరోపణలు సంధించారు. ఇన్నాళ్లు ఆధారాల్లేక ఆగామని, ఇప్పుడు అణు బాంబులాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, త్వరలోనే బహిర్గతం చేస్తామని తెలిపారు. గత ఎన్నికల్లో కనీసం 10–15 లోక్‌సభ స్థానాల్లో రిగ్గింగ్ జరగకపోయినా నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి అయ్యేవారు కాదన్నారు. 70 నుంచి 100 నియోజకవర్గాల్లో అక్రమాలు జరిగాయని అనుమానిస్తున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ ప్రభుత్వం స్వల్ప ఆధిక్యంతో కొనసాగుతోందన్నారు. కాంగ్రెస్ న్యాయవాదుల విభాగం శనివారం దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో నిర్వహించిన సదస్సులో రాహుల్‌గాంధీ కీలకోపన్యాసం చేశారు.

లోక్‌సభ ఎన్నికలను ఎలా రిగ్గింగ్ చేయొచ్చో, ఎలా చేశారోననే అంశాలకు సంబంధించిన ఆధారాలను అతిత్వరలో బయటపెట్టబోతున్నట్లు రాహుల్ గాంధీ ప్రకటించారు. 100% ఆధారాలతో ఈ విషయం చెబుతున్నానని స్పష్టం చేశారు. తాను ఇచ్చిన ఆధారాలను చూసిన వాళ్లు కుర్చీల్లోంచి కిందపడుతున్నారని, ఇదెలా సాధ్యమని ఆశ్చర్యపోతున్నారని చెప్పారు. కర్ణాటకలోని ఒక అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ సేకరించిన సమాచారాన్ని విశ్లేషించగా మొత్తం 6.5లక్షల ఓటర్లలో 1.5లక్షల మంది నకిలీ ఓటర్లని తేలిందన్నారు. ఓటర్ల ప్రతి పేరును, ప్రతి ఫొటోనూ పరిశీలించి ఈ నిర్ధారణకు వచ్చామన్నారు. ఇక్కడ జరిగిన అక్రమాల తీరును ఈ నెల 5న బెంగళూరులోని ఫ్రీడంపార్కులో బహిరంగపరుస్తామని వెల్లడించారు.

**పిరికివాళ్లకు భయపడను**

తాను అగ్గితో ఆడుకుంటున్నట్లు సోదరి ప్రియాంకాగాంధీ హెచ్చరించారని రాహుల్ పేర్కొన్నారు. ‘పిరికివాళ్లకు భయపడొద్దని నా కుటుంబం నాకు చెప్పింది. అందుకే ఇంత ధైర్యంగా ఈ ప్రభుత్వం చేస్తున్న వ్యవస్థాగత విధ్వంసంపై పోరాటానికి దిగాన’ని చెప్పారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయిందన్నారు. దీని గురించి బయటపోరాడగలుగుతున్నా కోర్టుల్లో పోరాడలేకపోతున్నామని చెప్పారు. రఫేల్ ఒప్పందాన్ని ప్రస్తావించారు. “ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడితే ఏం జరుగుతుందో అందరికీ తెలుసు. నేను సాగు చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు దాన్ని వెంటనే ఆపేయకపోతే మీకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అరుణ్‌జైట్లీ అప్పట్లో హెచ్చరించారు” అని ఆరోపించారు. తాను రాజుని కావాలని కోరుకోవడం లేదని, ఆ భావనకే వ్యతిరేకినని రాహుల్ పేర్కొన్నారు. ఆయన ప్రసంగం ప్రారంభించిన వెంటనే విజ్ఞాన్ భవన్ హాలులోని ప్రేక్షకులు “ఈ దేశ రాజు ఎలా ఉంటాడు, రాహుల్ గాంధీలా ఉంటాడు” అంటూ నినాదాలు చేయగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. సదస్సులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ప్రసంగించారు.

**ఈసీ ఖండన**

2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణను ఎన్నికల సంఘం(ఈసీ) శనివారం తోసిపుచ్చింది. ఎన్నికల యంత్రాంగంపై ఒత్తిడి తేవడానికి, ఎన్నికల అధికారులను బెదిరించేందుకే ఈ నిరాధార ఆరోపణలు చేసినట్టు కనిపిస్తోందని కమిషన్ పేర్కొంది. నాడు ఎన్నికలకు ముందు ప్రజా ప్రాతినిధ్య చట్టం మేరకు ముసాయిదా ఎన్నికల జాబితాను, తుది జాబితాను కాంగ్రెస్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలతో పంచుకున్నామని తెలిపింది. ఓటర్ల జాబితాపై దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కడా కాంగ్రెస్ అప్పీళ్లు దాఖలు చేయలేదు, అని కమిషన్ పేర్కొంది.

**ఆధారాల సేకరణకు 6 నెలలు కష్టపడ్డా**

“2014 నుంచి ఎన్నికల వ్యవస్థలో ఏదో తప్పు జరుగుతోందన్న అనుమానం కలుగుతోంది. ఇదివరకే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపై సందేహం వచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లలో కనీసం ఒక్కసీటూ రాకపోవడం ఆశ్చర్యం కల్గించింది. దీనిపై ఎప్పుడు మాట్లాడినా ఆధారాలేంటని ప్రశ్నించారు. ఇంతలోనే మహారాష్ట్రలో అనుకోనిది జరిగిపోయింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో ఘన విజయం సాధించిన 4 నెలల్లోనే ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మేం దారుణంగా ఓడిపోయాం. మూడు బలమైన పార్టీలు అకస్మాత్తుగా తుడిచిపెట్టుకుపోయాయి. అనుమానాలు బలపడడంతో ఎన్నికల మోసాలపై తీవ్రంగా దృష్టి సారించాను. మహారాష్ట్రలో లోక్‌సభ–అసెంబ్లీ ఎన్నికల మధ్యలో కోటి మంది కొత్త ఓటర్లు రావడం ఈ మోసానికి ప్రబల ఉదాహరణ. కొత్త ఓట్లలో అత్యధికం భాజపాకు వెళ్లాయి. సంబంధిత ఆధారాలన్నింటినీ ఇప్పుడు ప్రపంచానికి చూపబోతున్నాం. వీటిని సంపాదించడానికి ఆరునెలలు నిరంతరం పనిచేశాను” అని రాహుల్ తెలిపారు.

## దమ్ముంటే బాంబు పేల్చు

**పట్నా**

ఓట్ల చౌర్యానికి పాల్పడుతున్న ఎన్నికల సంఘంపై అణు బాంబు లాంటి సాక్ష్యం ఉందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. దమ్ముంటే ఒక్కసారి అణు బాంబు పేల్చి చూపించాలని రాహుల్‌కు సవాల్ విసిరారు. అది పేలేటప్పుడు హాని జరగకుండా చూసుకోవాలని హితవు పలికారు. పార్లమెంట్‌లో భూకంపం సృష్టిస్తానని రాహుల్ గతంలో హెచ్చరించారని, చివరకు తుస్సుమనిపించారని ఎద్దేవా చేశారు. శనివారం బిహార్ రాజధాని పాట్నాలో ఓ కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడారు. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని రాహుల్ కించపరుస్తున్నారని ఆరోపించారు. నిజానికి రాహుల్ పార్టీ చేతులే రక్తంతో తడిశాయని విమర్శించారు. 1975లో ఎమర్జెన్సీ విధించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించిందని రాజ్‌నాథ్ ధ్వజమెత్తారు.





## మతరాజ్యంగా మార్చే కుట్ర

**న్యూఢిల్లీ:**

మోదీ సారథ్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంపై అగ్రనాయకురాలు సోనియాగాంధీ విమర్శల నిప్పులు గుమ్మరించారు. గణతంత్ర రాజ్యంగా వెలుగొందుతున్న భారత్‌లో రాజ్యాంగాన్ని బందీచేసి, మతసిద్ధాంతాలతో దేశాన్ని మతరాజ్యంగా మార్చే కుట్రకు బీజేపీ పాలకులు తెగించారని సోనియా గాంధీ వ్యాఖ్యానించారు. శనివారం ఢిల్లీలో జరిగిన “రాజ్యాంగం ఎదుర్కొంటున్న పెను సవాళ్లు, వాటికి పరిష్కార మార్గాలు”సదస్సులో ప్రసంగిస్తూ బీజేపీపై సోనియా పలు విమర్శలు చేశారు. “బీజేపీ దేశ రాజ్యాంగాన్ని తక్కువ చేసేందుకు చేసిన ప్రతి ప్రయత్నాన్ని పార్లమెంట్‌లో, కోర్టుల్లో, వీధుల్లో ప్రతి వేదికపై రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడింది. ఇది కేవలం రాజకీయపరమైన పోరాటం కాదు ప్రతి ఒక్క భారతీయుడి గౌరవానికి సంబంధించిన కీలకాంశం.

బీజేపీ పాలనలో ఇప్పుడు రాజ్యాంగం బందీఖానాలో బంధింపబడింది. స్వతంత్రభారతం కోసం ఏ ఒక్కరోజూ పోరాటం చేయని బీజేపీ%-%ఆర్‌ఎస్‌ఎస్ ద్వయం ఇప్పుడు నిర్దాక్షిణ్యంగా రాజ్యాంగ మూలసూత్రాలను సర్వనాశనం చేసేందుకు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాయి. బీజేపీ%-%ఆర్‌ఎస్‌ఎస్ నమ్మే మనుస్మృతి మన త్రివర్ణపతాకాన్ని తిరస్కరించింది. వాళ్లు కేవలం హిందూ దేశాన్ని కోరుకుంటున్నారు. మత రాజ్యంలో ప్రజాస్వామ్యం మిథ్యగా, చట్టాలు చట్టబండలుగా మిగిలిపోతాయి. బీజేపీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగబద్ధ సంస్థలన్నింటినీ అస్తవ్యస్తం చేశారు. అసమ్మతి తెలిపితే వాళ్లపై నేరాలుమోపారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకున్నారు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు, పేద శ్రామికులను మోసగించారు. పౌరసత్వంలో సమానత్వానికి బాటలుపరచాలని ఆశించిన మహోన్నత నేత అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగంలో చేర్చిన సామ్యవాదం, లౌకికవాదంపదాలనుసైతం పెకిలించివేయాలని బీజేపీ పాలకులు తెగ ఆరాటపడుతున్నారు. ఇలాంటి చర్యలు సంస్కరణలు అనిపించుకోవు. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాన్ని శక్తివంతమైన వ్యక్తుల చెప్పుచేతల్లో నడిచే మతరాజ్యంగా మార్చేందుకు కుట్ర పన్నారు”అని సోనియా వ్యాఖ్యానించారు.

## ఆయన చేతిలో తోలుబొమ్మ



**న్యూఢిల్లీ**

ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శల వర్షం కురిపించారు. బిహార్‌లో బీజేపీ కూటమికి అనుకూలంగా ఓటర్ల జాబితాను మార్చేందుకు ప్రధాని మోదీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. శనివారం ఢిల్లీలో నిర్వహించిన “రాజ్యాంగం ఎదుర్కొంటున్న పెను సవాళ్లు, వాటికి పరిష్కార మార్గాలు”సదస్సులో ప్రసంగిస్తూ “భారతరాజ్యాంగం అనేది కేవలం చట్టపరమైన పత్రం కాదు. అది మన ప్రజాస్వామ్య ఆత్మ. ప్రతి భారతీయుడికి రాజ్యాంగం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను ప్రసాదించింది. అలాంటి రాజ్యాంగం ఇప్పుడు మోదీ సర్కార్ ఏలుబడిలో ప్రమాదంలో పడింది. రాజ్యాంగంలో సవరణలు చేయాలన్న దుస్సాహసానాకి నేటి పాలకులు తెగిస్తున్నారు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లు గెలిస్తే ఖచ్చితంగా రాజ్యాంగంలో బీజేపీ పెను మార్పులు చేసేది. కానీ ప్రజాశీస్సులు లేని ఎన్‌డీఏ కూటమికి అన్ని సీట్లు రాలేదు. ఓటర్లు 400సీట్లు అని పాటపాడి వారి చెంప చెళ్లుమనిపించారు. ఈ ఘనత అంతా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకే దక్కుతుంది. రాజ్యాంగంలో మార్పులు చేస్తామన్న ఎన్‌డీఏ సర్కార్‌కు ఎదురునిలిచి నెలలతరబడి పోరాటంచేశారు. ప్రతి సమావేశంలో రాజ్యంగ ప్రతిని చేతబూని రాజ్యాంగ గొప్పదనాన్ని మరోసారి గుర్తుచేశారు”అని ఖర్గే అన్నారు.

**ఏకంగా 65 లక్షల ఓట్లు ఎలా తీసేస్తారు?**

“బిహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణ(ఎస్‌ఐఆర్) వేళ 65 లక్షల మంది ఓటర్లు తమ ఓటు దరఖాస్తును మరోసారి సమర్పించంత మాత్రాన అంత మంది ఓటర్లను ముసాయిదా జాబితా నుంచి ఈసీ ఎలా తొలగిస్తుంది?. పేదలు, అణగారిన వర్గాలకు చెందిన ఈ ఓటర్ల ఓటు హక్కులను ఈసీ ఉద్దేశపూర్వకంగా లాగేసుకుంటోంది. బీజేపీ పాలనతో విసిగిపోయిన కాంగ్రెస్‌కు ఓటేస్తే తమ జీవితాలు బాగుపడతాయని కోరుకుంటున్న ఓటర్ల ఓట్లను తొలగించాలన్న కుట్ర జరుగుతోంది. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలతోపాటు సార్వత్రిక ఎన్నికల వేళ ఓటర్ల జాబితాలో ‘మార్పులు’జరుగుతున్నాయి. కర్ణాటక ఎన్నికల వేళ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎలా ఓటర్ల జాబితాలో అక్రమ మార్పులు జరిగాయనేదానిపై ఇప్పుడు కాంగ్రెస్ వద్ద బలమైన ఆధారాలు ఉన్నాయి. ఒక్క గదిలో 9 ఓట్లు, ఒకే హాస్టల్‌లో 9,000 ఓట్లు ఎలా ఉంటాయి? ఇలాంటి అక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలి. ఇది కేంద్ర ఎన్నికల సంఘమా? లేదంటే మోదీ చేతిలో కీలుబొమ్మనా?”అని ఖర్గే ప్రశ్నించారు. “బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీలు, దళితులను వివక్షకు గురిచేయడం నిత్యకృత్యమైంది. ఎన్నికల వేళ కేవలం ఒక పక్షానికి అనుకూలంగా ప్రధాని ప్రకటనలు చేస్తూ భారత్‌లో ఏకధృవ సమాజాన్ని సృష్టించాలని ఆయన ఆశపడుతున్నారు. తరచూ చికెన్, మొఘలులు, మంగళసూత్రం అంశాలపై మోదీ మాట్లాడుతూ సమాజంలో విభజన తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాడనే ఆయనను ప్రజలు ఎన్నుకుంటే ఆయనను ఏకంగా రాజ్యాంగ విలువలనే కాలరాస్తున్నారు”అని ఖర్గే ఆరోపించారు.

**మోదీకి చురక**

“పార్లమెంట్ సమావేశాల వేళ ప్రధాని మోదీ పార్లమెంట్ ప్రాంగణానికి వచ్చి ఆయన ఆఫీస్‌లోనే కూర్చుంటారు. టీవీలో రాజ్యసభ, లోక్‌సభ చర్చలు, సభా కార్యకలాపాలను ప్రత్యక్షప్రసారాలు చూస్తారు. పార్లమెంట్ ప్రోసీడింగ్స్ తెలియాలంటే అలా టీవీలో చూడకుండా నేరుగా సభలోకి వచ్చి కూర్చోవాలి. అప్పుడు ప్రత్యక్ష అనుభవం కల్గుతుంది”అని మోదీకి ఖర్గే చురక అంటించారు.

**రాజ్యసభలో డెప్యూటీ ఛైర్మన్‌నూ..**

“రాజ్యసభలో నాటి డెప్యూటీ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌నూ ప్రభుత్వం తన స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంది. రాజ్యసభలో వి పక్షాల గొంతు నొక్కేందుకు ధన్‌ఖడ్‌నూ ఓ పా వులా వాడుకున్నారు. విపక్ష నేతలకు ధన్‌ఖడ్ మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ఆయన సభా కార్యకలాపాలను పర్యవేక్షించినప్పుడు పెద్దసంఖ్యలో విపక్ష పార్టీల ఎంపీలను సస్పెండ్ చేశారు. చిట్టచివర్లో ఆయన స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుందామని భావించినా ఆయనపై ప్రభుత్వ పెద్దలు మరింత ఒత్తిడి పెంచారు”అని ఖర్గే వ్యాఖ్యానించారు.

**సామ్యవాదం, లౌకికవాదంను తొలగించాలనుకున్నారు**

“రాజ్యాంగ పీఠికలో దశాబ్దాల క్రితం చేర్చిన సామ్యవాదం, లౌకికవాదం పదాలను తొలగించాలని బీజేపీ ప్రభుత్వం నిశ్చయంగా ఉందిన ఆ పార్టీ కీలక నేతలే సెలవిస్తున్నారు. రాజ్యాంగం నుంచి ఈ పదాలను తీసేయాలని చూస్తున్న ఇదే పార్టీ తమ సొంత పార్టీ సిద్ధాంతాలు, నియమనిబంధనల్లో మాత్రం సామ్యవాదం, లౌకికవాదం పదాలను కొనసాగించడం విడ్డూరం. ఆ పదాలను బీజేపీ%-%ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు తొలగించలేవు. ఎందుకంటే అంతటి శక్తిని వాళ్లకు ప్రజలు కట్టబెట్టలేదు”అని ఖర్గే అన్నారు. “ప్రజాస్వామ్యాన్ని కాపాడే పవిత్రబాధ్యతలు రాజ్యాంగం న్యాయవ్యవస్థ, ఎలక్షన్ కమిషన్, మీడియాకూ ఇచ్చింది. కానీ ఒక మతాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన జడ్జీపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎంపిక క్రతువు నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పించారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో దేశంలో ప్రజాస్వామ్యం ఉందనడం కంటే నియంతృత్వం ఉందనడం నయం”అని అన్నారు.

# సంపాదకీయం

## ప్రధాని- ఆర్ఎస్ఎస్ మధ్య అంతరం పెరుగుతోందా!

భాజపా – ఆరెస్సెస్ అనుబంధం భారత రాజకీయంలో అత్యంత ఆసక్తికరమైన, శక్తివంత మైన సంబంధాల్లో ఒకటి. జనసంఘం కాలం నాటికే ఆరంభమైన ఈ అనుబంధం, భారతీయ జనతా పార్టీ స్థాపన తర్వాత మరింత బల పడింది. ఆరెస్సెస్‌లో సేద్యం చేసిన కర్షకులు, పౌర అభ్యుదయమే లక్ష్యంగా భావించే స్వయం సేవకులు, భాజపాలో కీలక స్థానాల్లోకి వచ్చారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నుంచి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ వరకు ఆరెస్సెస్ ప్రభావం స్పష్టంగా కనిపించేది. కానీ, నరేంద్ర మోదీ మూడవ సారి ప్రధానిగా పదవిలోకి వచ్చిన తర్వాత ఆయన పాలనా శైలి, ఆరెస్సెస్ భావజాలం మధ్య తేడాలు కనబడు తున్నాయని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆరెస్సెస్, సిద్ధాంతపరంగా నూతన భారత నిర్మాణంలో 'సంస్కార' ప్రాతిపదికగా సామాజిక మార్పు, హిందుత్వ విలువల ప్రచారం ద్వారా జాతి నిర్మాణాన్ని కోరుతుంది. కానీ మోదీ పాలన నిత్య రాజకీయ దృష్టితో ముందుకు సాగుతున్నది. ఆయన నూతన భారత నిర్మాణంలో సామాజిక పరిమాణాల కన్నా రాజకీయ విజయమే ప్రధాన లక్ష్యంగా మారింది. ముఖ్యంగా ప్రజల మద్దతుతో కూడిన శక్తిమంతమైన నరేంద్ర మోదీ బ్రాండ్ నిర్మాణం, నిత్యం ఎన్నికల మూడ్, మెగా స్కీమ్‌లు, హిందూ ఓటు బ్యాంకు సమీకరణం వంటి అంశాలు గణనీయంగా మారాయి. ఈ క్రమంలో భాజపా కార్యనిర్వాహక నియంత్రణ ఆరెస్సెస్ చేతిలో ఉండకుండా, ప్రధానమంత్రి కార్యాలయం చుట్టూ కేంద్రీకృత మవుతోంది. నరేంద్ర మోదీ నియామకాలు, భవిష్యత్ రాజకీయ వారసత్వంపై తనదైన శైలి ప్రవేశ పెడుతున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవలి మూడవసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మోదీ కేబినెట్ ఎంపికలో ఆరెస్సెస్ సూచనలు పూర్తిగా ప్రతిఫలించలేదనే విమర్శలు ఉన్నాయి. విశేషంగా, మురళీధర్ రావు, సంజయ్ మయుఖ్ వంటి స్వయం సేవకుల అభ్యర్థిత్వం పక్కన పెట్టడమే కాక, సంస్కృతి, విద్య, సమాజ సేవ రంగాలకే చెందిన వారికీ తక్కువ ప్రాధాన్యం ఇచ్చినట్టు తెలుస్తోంది. అంతేకాక, బిఎల్ సంతోష్ వంటి సంఘ ప్రచారకులు ఇప్పటికే పార్టీ పొలిటికల్ కంట్రోల్ నుంచి పక్కకు నెట్టబడ్డారని వాదనలు వచ్చాయి. దీంతో, ఆరెస్సెస్ మౌనం తప్ప మరో ప్రకటన చేయలేదు. ఇక ఆరెస్సెస్ సిద్ధాంతాలపై కేంద్రం దృష్టి మరిచిందని విమర్శలు వినిపిస్తున్నాయి. సంస్కృత భాషా అభివృద్ధి, ధర్మాచార్య వ్యవస్థకు ప్రోత్సాహం, ఆరెస్సెస్ అనుబంధ విద్యా సంస్థలకు నిధుల అనుకూలత వంటి రంగాల్లో మోదీ హయాంలో అనేక ఆశలున్నప్పటికీ, వాటి అమలులో చురుకుదనం తగ్గిందని సంఘ వర్గాలు భావిస్తున్నాయి. అంతేకాక, నూతన విద్యా విధానం, యూనిఫాం సివిల్ కోడ్, జనాభా నియంత్రణపై చట్టాలు వంటి హిందుత్వ సంబంధిత ముఖ్య రంగాల్లో తక్షణ చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరగడంతో, ఆరెస్సెస్‌లో అసంతృప్తి పెరిగిందనే అభిప్రాయం వ్యాపక మవుతోంది. ఈ నేపథ్యంలో, ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్ ఇటీవల పదే పదే చేస్తున్న వ్యాఖ్యలు గమనించదగ్గవే. రాజకీయ నాయకులు వయసు 75 దాటిన తరువాత పదవులు వదిలిపోవాలని, తద్వారా యువతకు అవకాశం కల్పించ బడాలని ప్రకటించారు. ప్రధాని మోదీ కూడా 75కి చేరుతున్నందువల్ల, ఇది ప్రత్యక్ష సంకేతమా అనేదీ విమర్శలు ఉన్నాయి. ఆయన్ని స్వయంగా మోదీ కలవక పోవడం, భాజపా అగ్రనేతలు కోపతాపాలకు లోనై ,స్పందించక పోవడం అన్నీ రాజకీయ విశ్లేషకుల దృష్టికి వచ్చాయి. 'ఆసక్తికరమైన సమాజం కోసం రాజకీయాలు మారాలి', 'దేశ భవిష్యత్ కోసం మత సామరస్యమే మార్గం', 'నిర్బంధం కాదు, నైతికతే ముఖ్యమని' భాగవత్ పలుమార్లు చెప్పడం ద్వారా మోదీ పాలనను వ్యంగ్యంగా విమర్శించినట్టు భావన కలుగుతోంది. మోదీ కేంద్రీకృత పాలన విధానం, మంత్రివర్గ వ్యవహార శైలి, ఆయా రాష్ట్రాల భాజపా ముఖ్యమంత్రుల ఎంపికలో ఆరెస్సెస్ పాత్ర తగ్గిపోవడం వంటి అంశాలు ఈ వివిధాంతరాన్ని మరింత స్పష్టంగా చేస్తున్నాయి. అయితే ఇది పూర్తిగా విభేదం కాదు. మోదీ–ఆరెస్సెస్ మధ్య సంబంధం మౌలికంగా ఒకే భావజాలపు పునాది మీద నడుస్తున్నా, దాని కార్యరూపాలు, ప్రామాణికతల్లో తేడాలు రావడం సహజం. ప్రధానిగా మోదీ రాజకీయ అవసరాల దృష్టితో నిర్ణయాలు తీసుకుంటే, ఆరెస్సెస్ దాన్ని ధర్మ, సంస్కృతి, సంయమనం అనే పరిమాణాలతో పరిశీలిస్తుంది. అందువల్ల, ఈ అంతరం వాస్తవమే అయినా, అది శాశ్వత శత్రుత్వానికి దారితీయదని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. భాజపా – ఆరెస్సెస్ బంధం అనుబంధంగా పుట్టినదే. కానీ మోదీ బ్రాండ్ అధికంగా మూర్తిమత్వం చెందుతున్న ఈ కాలంలో ఆ అనుబంధం క్రమంగా బలహీన పడుతున్నదని విశ్లేషకుల భావన. భావజాలం ఒకటే అయినా, దానిని ఆచరణలోకి తీసుకు రావడంలో మోదీ దారిలో ఆరెస్సెస్ నడవటం కష్టమవుతోంది. ఇది భారత రాజకీయాల్లో ఓ మౌలిక మార్పుగా పరిగణించ వచ్చు. మోదీ తర్వాత భాజపా – సంఘ పరస్పర సంబంధాలు ఎటు పోతాయన్నది ఆసక్తికరమైన ప్రశ్నగా నిలుస్తోంది.

# సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత

హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ అలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా. కూడా పిలుస్తారు. నిజాం ఉస్మాన్ అలీఖాన్ స్థాయి నుంచి గ్రామాల్లోని దొరల వరకూ సాగిన అణచివేత విధానాలకు నిరసనగా తెలంగాణ సాయుధ పోరాటం పురుడు పోసుకుంది. వెట్టి చాకిరి, భావ వ్యక్తీకరణపై తీవ్ర ఆంక్షలు, మాతృ భాషలపై అణచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు వంటి ఎన్నో పరిణామాలు పోరాటానికి నేపథ్యంగా నిలిచాయి. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం దక్షిణాసియాలో, భారత దేశంలో స్వాతంత్ర్యానం తరం జరిగిన తొలి సాయుధ రైతాంగ తిరుగు బాటుగా జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించింది. ఆ విధంగా అది ఎన్నో సాయుధ పోరాటాలకు, ఉద్యమాలకు ఈ పోరాటం స్ఫూర్తి దాయకంగా నిలిచింది. నిజాం నిరంకుశ పాలనకు, దొరల, భూస్వాముల, దేశముఖ్ దోపిడీకి, అణిచివేతకు, హింసకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటమిది. దేశంలోనే తొలిసారిగా భూ సమస్యను బలంగా ముందుకు తెచ్చి భూ సంస్కరణల చట్టానికి నాంది పలికిన పోరాటమిది. తెలంగాణలో ముఖ్యంగా నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో ప్రతిపల్లె, ప్రతి గడప సాయుధ పోరులో మమేకమైనవే. దొడ్డి కొమరయ్య అమరత్వం నుంచి ప్రారంభమైన పోరులో వేలాదిమంది పోరాట యోధులను నిజాం పోలీసులు, రజకార్లు, భూస్వాములు, గుండాలు హత మార్చిన హృదయ విదారక నేపథ్యం. ఈ పోరాటం మామూలు వ్యక్తి నుండి మేధావుల వరకు ఆడమగ తేడా లేకుండా ఎందరినో కదనరంగం లోకి ఆకర్షించింది. అలాంటి వారిలో దాయం ప్రియంవద ఒకరు. దాయం ప్రియంవద (1928 – ఆగస్టు 3, 2013) తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన మహిళ. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దాయం రాజిరెడ్డి సోదరి. భీమిరెడ్డి నరసింహారెడ్డి, శశిరేఖ, మల్లు స్వరాజ్యం తదితర ఉద్యమ కారులంతా ప్రియంవద సమీప బంధువులు. నల్గొండ జిల్లా, తుంగతుర్తి మండలం వెంపటి సమీపంలోని తూర్పుగూడెంలో 1928లో లక్ష్మమ్మ, రామకృష్ణారెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. ప్రియంవదది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం. రష్యన్ సాహిత్యం, గోర్కి నవలలు, రెండో ప్రపంచ యుద్ధం గురించి వెలువడిన పుస్తకాల పట్ల ఆసక్తిని కలిగి చదవడం వల్ల నాటి సమకాలీన పరిస్థితిని ఒంట పట్టించుకున్నారు. సుశిక్షితురాలైన గెరిల్లా సైనికురాలు ప్రియంవద తెలంగాణ సాయుధ పోరాటంలో కాలూనారు. 1943 సంవత్సరంలో 15ఏళ్ళ వయసు లోనే అన్న రాజిరెడ్డితో కలిసి ఖమ్మం ఆంధ్రమహాసభలో పాల్గొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మభిక్షం, భీమిరెడ్డి నరసింహారెడ్డి, దాయం రాజిరెడ్డి లతో కలిసి సూర్యాపేట ప్రాంతంలో జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారు. గెరిల్లా సైనికురాలిగా ఆయుధం పట్టడానికి ముందు ఆమె విజయవాడలో ఆత్మరక్షణ, ఆయుధశిక్షణ పొందారు. సాయుధ పోరాటంలో గాయపడ్డ యోధులకు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకంగా ఆరోగ్యసేవిక (నర్సింగ్) ట్రైనింగ్ పొందారామె. పదిహేనేళ్ల ప్రాయంలో ఆమె ఉద్యమం పట్ల ప్రభావిత మైనారు. స్త్రీల సమస్యలపై, రైతు కూలీల సమస్యలపై అన్నతో కలిసి ఉద్యమ బాట పట్టారు. 1952లో జరిగిన ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో పిడిఎఫ్ అభ్యర్థుల విజయానికి కృషిచేశారు. మహిళా హక్కుల సాధన, బాల్య వివాహాల నిర్మూలన, బాలికా విద్య కోసం ఉద్యమం చేపట్టారు. మహిళల కూలీరేట్ల పెంపు కోసం ఆమె రాజీలేని పోరాటం సాగించి, పెద్ద రైతు కుటుంబ నేపథ్యం కలిగిఉన్న అర్ధశేరు వడ్లు మాత్రమే ఉండే రోజు కూలీని, రెండుశేర్ల వడ్లు కూలీగా ఇప్పించారు. ఆంధ్రమహాసభలు వరంగల్, ఖమ్మంలో జరిగిన తర్వాత అన్న రాజిరెడ్డిను భువనగిరి ప్రాంతంలో పార్టీ ఆర్గనైజర్‌గా నియమించారు. ఇబ్బందుల్లో ఉన్న రాజిరెడ్డికి తోడుగా కొలనుపాక జైన మందిరంలో నడిపే స్కూలులో యాభై రూపాయల జీతంతో టీచర్‌గా చేరారు. అక్కడ ఒక సంవత్సరంపాటు పనిచేశారు. ఆసమయంలో వీరి కుటంబంపై ప్రభుత్వం నిషేధం విధించడంతో 1944లో విజయవాడ వెళ్లారు. అక్కడ జరిగిన అఖిలభారత కిసాన్ మహాసభకు వలంటీర్‌గా పనిచేశారు. ఆ తర్వాత వివిధ గ్రామాలకు వెళ్లి తెలంగాణ సాయుధ పోరాటం గురించి ఆడవాళ్లలో చైతన్యం కలిగించారు. నల్గొండ జిల్లాలో పలు గ్రామాల్లో తిరిగి, పోరాట వ్యూహాల గురించి సమాజంలో స్త్రీలకుండే ఇబ్బందులు, వాటిని ఎదుర్కొనే పద్ధతులను గురించి, ఉత్తేజ ప్రసంగాల ద్వారా వివరించే ప్రయత్నాలు చేశారు. చదువు విషయంలో ఎవరైనా ముందుకొస్తే వాళ్ళకు పాఠాలు చెప్పారు. ఊళ్ళల్ల రజాకార్ల ఒత్తిడి ఎక్కువగా ఉన్న సమయంలో అమ్మను, నాన్నను చూసేందుకు సొంతూరుకు వెళ్ళిన విషయం తెలుసుకున్న పోలీసులు రాత్రి సమయంలో స్టేషనుకు, ఆపై తుంగతుర్తి క్యాంపుకు, తర్వాత సూర్యాపేటకు, చివరకు హైదరాబాద్ తరలించి, చంచల్‌గూడ జైల్లో బంధించారు. మూడు నెలల తర్వాత బయటికి జైలు నుంచి వచ్చిన ఆమె ఆయుధాలు పట్టి కాల్చడం నేర్చుకున్నారు. దళంలో ప్రత్యక్షంగా పాల్గొనకుండా పరోక్షంగా మాత్రమే సహాయం అందించారు. మరోసారి స్వంత ఇంటిలో అరెస్టయి సికింద్రాబాద్ కంటోన్మెంట్ జైలుకు, ఆనంతరం వరంగల్ జైలుకు పంపబడ్డారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జైళ్ళలోనూ ఆమె జైలు జీవితం గడిచింది. ఎంచుకున్న లక్ష్య సాధన కోసం ఆమె వివాహం చేసుకోక ఒంటరిగానే బతికారు. ఉద్యమ రోజుల్లో ప్రజలకు అత్యంత దగ్గరగా గడిపిన ఆమె చివరి రోజుల్లో ప్రజా జీవితానికి దూరంగా జీవిస్తూ 2013, ఆగస్టు 3 న తుది శ్వాస విడిచారు.



# స్నేహమే దారి దీపం..!

స్నేహం అంటే ఓ త్యాగం, ఆపదలో అభయ హస్తం, కష్టాల్లో ఓ శీతల నేస్తం, ఆపదలో సాంత్వన నీడను చేకూర్చే మహా వృక్షం. ప్రాణ స్నేహితులకు ప్రత్యామ్నాయం ఉండదు. స్నేహం చేయని మనిషి ఉండడు. స్నేహితులు లేని తనువు ఉండదు. ప్రతి వ్యక్తి జీవితంలో స్నేహానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. స్నేహితుల హస్తాలు నిస్వార్థ నేస్తాలు. బంధువులతో లేని ఓ అపురూపమైన అనుబంధం స్నేహితులతో ఉంటుంది. కొన్ని సమయాల్లో కుటుంబ సభ్యులతో పంచుకోలేని విషయాలను సహితం స్నేహితులతో పంచుకుంటాం. మనకు స్నేహితులు అనేకులు ఉండవచ్చు కాని ప్రాణ మిత్రులు కొద్ది మంది మాత్రమే ఉంటారు. ప్రాణ స్నేహితులతో మనం అన్ని విషయాలను దాపరికం లేకుండా పంచుకుంటాం. మనసుకు ప్రశాంతత, శరీరానికి ఉపశమనం కలిగిస్తుంది స్నేహ హస్తం. సహానుభూతికి ఓ చక్కని ఉదాహరణ స్నేహం. పరస్పర గౌరవానికి, త్యాగానికి చిరునామా ఫ్రెండ్‌షిప్. సన్నిహిత మిత్రుడు అంటే ఓ మహా నమ్మకం. స్నేహానికి వయోభేదం లేదు. చంటివాడి నుంచి పండు ముసలి వరకు అందరికీ స్నేహితులు ఉంటారు, వద్దన్నా ఆనందాలను వడ్డిస్తూ ఉంటారు. స్నేహం విలువను తెలుసుకోవడం, మంచి స్నేహితులతో సంబంధాలు కొనసాగించడం, అపార్థాలను నివృత్తి చేసుకొని స్నేహాన్ని కొనసాగించడం, బేధాభిప్రాయాలను దూరం చేసుకోవడం, పౌర సమాజంలో శాంతి పందిరి వేయడానికి అనుకూలమైన అనువైన సందర్భంగా ప్రతి ఏట ఆగస్టు మాసంలోని మొదటి ఆదివారం రోజున "జాతీయ స్నేహ దినోత్సవం (నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే)" పాటించడం కొనసాగుతున్నది. 2025 జాతీయ స్నేహ దినం వేదికగా స్నేహ మార్గం ద్వారా శాంతి, సంఘీభావం, సంస్కృతుల మధ్య అవగాహనలను పెంపొందించే ప్రయత్నాలు నిర్వహించాలి. వివిధ దేశాలు, జాతులు, మతాలు, కులాలు, అసమానతలను మరిచి అందరం స్నేహ బంధంతో ఏకం కావడమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాం. స్నేహ బందం పరమ పవిత్రమైనది. నిజమైన స్నేహితుల మధ్య విడదీయరాని ప్రేమ అనే అభేద్య బంధం పెనవేసుకొని ఉంటుంది. మంచి స్నేహితులు కొన్ని విషయాల్లో విభేదించినా, సదా ఒక్కటిగానే ఉంటారు. చిన్ననాడే స్నేహం అనే బంధం మొలకెత్తుతుంది. అమ్మనాన్న తర్వాత మన సంక్షేమాన్ని, శ్రేయస్సును నిస్వార్థంగా తలుస్తూ మన వెంట నడిచే వ్యక్తులు మన ప్రాణ మిత్రులు మాత్రమే. బడికి వెళ్లడంతో మనకు నూతన స్నేహితులు పుడతారు. వారితోనే మన దినచర్య ముడిపడి ఉంటుంది. చదవడం, ఆడడం, పాడడం, మాట్లాడుకోవడం, సరదాగా తిరగడం లాంటివి మన ప్రాణ స్నేహితులతోనే ముడిపడి ఉంటాయి. ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకునే స్థాయికి స్నేహం ఎదుగుతుంది. తరగతులు పెరిగిన కొద్దీ తరగతులు మారుతూ, కొత్త మిత్రులు వచ్చి చేరతారు. పాత మిత్రుల స్నేహం కొనసాగుతూనే ఉంటుంది. స్నేహితులు పెరిగిన కొద్దీ బయటి ప్రపంచం కొత్తగా కనిపిస్తుంది. అందరి సంస్కృతీ వారసత్వాలు అర్థం అవుతాయి. మన జీవితానికి లక్ష్యాలను కూడా మిత్రులు నిర్ణయించుకునే స్థాయి కూడా వస్తుంది. అంతర్జాతీయ స్నేహ దినం వేదికగా పాత మిత్రులను కలవడం, కొత్త మిత్రులతో సరదాగా గడపడం, ఆపాత మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ పంచుకోవడం, తమ తమ అనుభవాలను పంచుకోవడం, స్నేహితుల కష్టాలను తెలుసుకొని సహాయం చేయడం, సామాజిక మాధ్యమాల్లో స్నేహ బంధాల విలువను వివరించడం, పాత స్నేహితులతో ఉన్న ఫోటోలను పంచుకోవడం, హాపీ ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు చెప్పుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు.

# బయటపడుతున్న అమెరికా అసలు రూపం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు చూస్తుంటే అమెరికా అగ్రరాజ్య హోదాకు ఆశలు వదిలేసుకోకతప్పదా అనిపిస్తున్నది. ఆయన వలసదారుల కబంధ హస్తాల నుంచి అమెరికాను విముక్తి చేస్తానంటూ ఎడాపెడా జారీ చేస్తున్న ఉత్తర్వులు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు ప్రపంచ దేశాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జన్మతహ పౌరసత్వం విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం కానీ, హెచ్1బి వీసాల విషయంలో అమలు చేస్తున్న ఆంక్షలు కానీ, ఇంకెంత మాత్రం ఇతర దేశాల నుంచి డాలర్ డ్రీమ్స్ తో అమెరికాకు వద్దామనుకునే వాళ్లను ఒకటికి పది సార్లు ఆలోచించేలా చేస్తున్నదనడంలో సందేహం లేదు. ఇక తాజాగా ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా పౌరులు ఆదాయపన్ను చెల్లించనవసరం లేదనీ, వారి ఆదాయపన్ను రద్దు చేస్తున్నాననీ ప్రకటించారు. అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక లోటును భర్తీ చేయడానికి ఆయన ఎంచుకున్న మార్గమే.. ఇతర దేశాలు అనివార్యంగా అమెరికాకు దూరం జరగక తప్పని పరిస్థితిలోకి వాటిని నెట్టేస్తున్నది. ఇంతకీ ఆ అమెరికన్లకు ఆదాయపన్ను రద్దు చేసి.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ట్రంప్ తీసుకున్న నిర్ణయమేంటంటే ఇతర దేశాలపై భారీగా సుంకం వసూలు చేయాలని. అమెరిభారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దాయాది దేశం పాకిస్థాన్‌తో మాత్రం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా పాక్‌లో భారీ చమురు నిక్షేపాల వెలికితీతలో అమెరికా సాయపడుతుందని తెలిపారు. భారత నుంచి చేసుకునే దిగుమతులపై 25శాతం సుంకం ప్రకటిస్తూ డెడ్? ఎకానమీగా అభివర్ణించారు ట్రంప్?. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తాను లెక్కచేయ బోనని అంటూనే మన దాయాదితో ఒప్పందంచేసుకున్నారు. ఈ క్రమంలో అసలు పాక్?తో డీల్ వెనుక అమెరికా వ్యూహం ఏంటి? చైనా, భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలపై ఈ ఒప్పందం ప్రభావం ఉంటుందా? అసలు పాక్?లో ఉన్న ఆయిల్ నిల్వలు ఎంత? ఈ డీల్?తో భారత్ నష్టపోతుందపాకిస్థాన్?తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్న తర్వాత ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో భారత్?కు పాక్ చమురు విక్రయించొచ్చని అన్నారు. అయితే పాక్ గురించి ట్రంప్ ఎంత గొప్పగా మాట్లాడినా వాస్తవ పరిస్థితులు వేరేలా ఉన్నాయి. పాకిస్థాన్ వద్ద అంతగా చమురు నిల్వలు లేవు. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ), వరల్డ్ మీటర్ డేటా ప్రకారం 2016 నాటికి పాకిస్థాన్ వద్ద 353.5 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు నిల్వలు ఎక్కువ కలిగి ఉన్న దేశాల్లో పాక్?ది 52వ స్థానం. ప్రపంచంలోని మొత్తం నిల్వలలో కేవలం 0.021శాతం చమురునే దాయాది దేశం కలిగి ఉంది. ప్రస్తుతం పాక్?కు రోజుకు దాదాపు 5,56,000 బ్యారెళ్ల చమురు అవసరం. అయితే పాకిస్థాన్ రోజువారీ చమురు ఉత్పత్తి దాదాపు 88,000 బ్యారెళ్లు. ఇది జాతీయ వినియోగం కంటే చాలా తక్కువ. దీంతో దాదాపు 85శాతం చమురును పాక్ దిగుమతి చేసుకుంటోంది. అయితే పాక్?లోని సింధూ బేసిన్‌లో ఇటీవలే భౌగోళిక సర్వే జరిగింది. అక్కడి నీటి అడుగున చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడి చమురు వెలికితీస్తే వెనిజులా, సౌదీ అరేబియా, ఇరాన్ తర్వాత ప్రపంచంలోని ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశంగా పాక్ ఉండొచ్చని సమాచారం. అందుకే ట్రంప్ దాయాది దేశంతో డీల్ కుదుర్చుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. యూఎస్– పాక్ ఒప్పందం కుదరడానికి బీజం ఈ ఏడాది జూన్?లోనే పడింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్?ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. అలాగే 2025 జులై 26న పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను కలిశారు. దీంతో నెల రోజుల క్రితమే యూఎస్–పాక్ ట్రేడ్ డీల్?కు బీజం పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే పాకిస్థాన్?తో ఈ చమురు ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఎందుకంటే ట్రంప్ ఏదైనా దేశంతో అంత ఈజీగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోరు.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక



# స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం

-గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలు
-అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైంది
-పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి

**చౌటుప్పల్.ఆగస్టు 2. ప్రభాత సూర్య:** స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల... స్నేహమేరా జీవితానికి నీడనిచ్చే మల్లెరా... ఆపదలోను, ఆప్యాయతలోనూ అడుగడుగునా అండగా నిలిచేది స్నేహం ఒక్కటే, ఆస్తిపాస్తులు ఎన్ని ఉన్నా స్నేహం ఒకటే మిన్నరా... అంటూ చౌటుప్పల్ పట్టణంలో గల గ్రీన్ గో పాఠశాలలోని విద్యార్థులు శనివారం ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు స్నేహబంధం ముందు ఏ కుల మతం అడ్డులేదని, స్నేహం ఒకటే మేలంటూ, అన్నిటిలోనూ తోడునీడగా సోదర భావంతో అండగా ఉంటామని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ డే బ్యాండ్ కట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో, బంధుత్వంలో స్నేహానికి గొప్ప విలువ ఉన్నదని విద్యార్థులకు తెలిపారు. మన మంచి కోరే స్నేహం మనల్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా చేస్తుందన్నారు. చెడు స్నేహం వ్యక్తిని సమాజంలో అవినీతిపరుడుగా, దేశద్రోహిగా తయారయ్యేలా చేస్తుందని , విద్యార్థులు చెడు స్నేహాన్ని వదిలిపెట్టి మంచి స్నేహాన్ని ఆస్వాదించి ఒకరికొకరు అండగా నిలిచి సమాజానికి, కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ.... సృష్టిలో అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైందన్నారు. మంచి స్నేహితుడు మన పక్కన ఉంటే ఎంతో భరోసాగా ఉంటుందన్నారు. స్నేహితుడు ఇచ్చిన ధైర్యంతో ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారు ఎందరో ఉన్నారన్నారు. స్నేహంలో చిన్న చిన్న మనస్పర్ధలు వచ్చిన సర్దుకుపోవాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో స్నేహితుల దినోత్సవ కేకులు కట్ చేయించి విద్యార్థుల్లో




స్నేహభావాన్ని పెంపొందింపజేశారు. విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలను పాడి, స్నేహనృత్యాలు ప్రదర్శించి స్నేహం గొప్పతనంను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి..** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెలటూరు గ్రామంలో రూ.2.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.లి ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనీ ప్రతి మారుమూల ప్రాంతానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ ఇవ్వటమే ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఇందులో భాగంగానే నేడు మారుమూల గ్రామమైన చిన్నంబావి వెలటూర్ గ్రామంలో ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. దీనితో పాటు కొల్లాపూర్ నియోజక వర్గం పానగల్ మండల పరిధిలో రూ. 49.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి, పానగర్ మండలం జమ్మాపూర్ గ్రామంలో రూ. 2.02 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి నేడు కొల్లాపూర్ లో శంకుస్థాపనలు చేస్తున్నట్లు తెలిపారు. పానగల్ మండలంలో 132/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభిస్తే అక్కడి నుండి కొత్తగా మరో





(15)33/11 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుసంధానం చేయవచ్చున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కోడేరు మండలంలోని మైలారం, మాచుపల్లి, పస్పుల, పెద్దకొత్తపల్లి మండల పరిధిలో వెన్నంచర్ల, మరికల్ గ్రామాలకు సంబంధించిన మరో 4 సబ్ స్టేషన్లకు కొల్లాపూర్ లో శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వెలటూర్ గ్రామంలో రూ. 2.2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 33/11 కెవి సబ్ స్టేషన్ ద్వారా 3 ఫీడర్ల తో 950 బోరుబావులు, 600 డొమెస్టిక్ కనెక్షన్లు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. మూడు ఫీడర్ల కింద 6 గ్రామాలు వెలటూర్, చిన్న మహదేవ్, అయ్యవారిపల్లి, కాలురు, వెంకటంపల్లి, సోలీపూర్ గ్రామాలకు మూడు ఫేజ్ ల నాణ్యమైన విద్యుతు అందనుంది. ఆయా గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయి అని అన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫారుకి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఇంచార్జి సుబ్రమణ్యం, టి.జి.ఎస్.పి.డి.సి ఎల్ ఎస్. ఈ యు. బాలస్వామి, డి. ఈ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, జూపల్లి అరుణ్, రాజేంద్ర ప్రసాద్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

రోగ నిరోధక శక్తి పెరగాలంటే శిశువుకు తల్లి ముర్రుపాలు తాపాల్సిందే
తుమ్మడపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద సూచనలు



**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ముమ్మడి యశోద అన్నారు... నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం తుమ్మడపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. శిశువులో రోగ నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లి ముర్రుపాలు తాపాలనీ అన్నారు, ఇలా ఆరు నెలల పాటు శిశువుకి తల్లిపాలనే ఇవ్వాలని ఆమె తల్లులకు సూచించారు.. సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని అన్నారు. అనంతరం బాలింతలకు అవగాహన కల్పించారు....

## అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....




మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం "తిల్లై నాట్యాలాయ " గురువు కనిమొళి బాలగణేశం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, అలరిపు, బొమ్మ బొమ్మ త, గణేశా కౌతం, మురుగన్ కౌతం, జతిస్వరం, కీర్తన, జగజనని, భో శంభో, తిల్లాన అంశాలను కళాకారులూ మహాశ్వేత, కిరుపహరి, సిరిచందన, అక్షయ, శ్రీవల్లి, లాసియా, దీక్షిత, గీతికా, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి గురువులు శ్రీమతి రమణిసిద్ధి మరియు శ్రీమతి మంథా మాధవి శర్మ గారు విచ్చేసి కళాకారులను అభినందించారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్,ఆగస్టు 02, ప్రభాత సూర్య:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో లబ్దిదారులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. మన్నెగూడ జేఎంఆర్ గార్డెన్స్‌లో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ పరిధిలో గతంలో 10వేల రేషన్ కార్డులు ఉండేవని, ఇప్పుడు కొత్తగా 7వేల కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. ఇంకా ఎంతమంది అర్హులున్నా వారికి కార్డులు ఇచ్చే బాధ్యత తనదని అన్నారు. లబ్దిదారులను గుర్తించే బాధ్యత అధికారులేదనని, దగ్గర ఉండి అర్హులతో దరఖాస్తు చేయించాలని రంగారెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కోషిక ఐలయ్య,కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,కాకుమాను సునీల్, సామ భీంరెడ్డి, కొంతం




వెంకటరెడ్డి (జానీ), మేతరి దర్శన్, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, రేవల్లె హరితాయాదగిరి, పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, పన్నాల మధుసూదన్‌రెడ్డి, బొక్క వంశీధర్‌రెడ్డి, గోదాసు భద్రయ్య, ఓర్సు శ్రీనివాస్, చెక్క ప్రశాంత్, మున్సిపల్ ఆర్వో శ్రీనివాస్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, డీఈ భిక్షపతి,ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ వినయ్ కుమార్, బాలరాజు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత, శ్రీధర్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్స్,బిల్ కలెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.రి

# పీపల్ పహాడ్ లో పశు వైద్య శిబిరం



**చౌటుప్పల్. ఆగస్టు 2. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో సత్యసాయి సేవా సంస్థ, పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో శనివారం పశువులకు గర్భకోశ చికిత్స ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మోతిలాల్ వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ... గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాలు మరియు పశు వైద్య ఆరోగ్య శిబిరాలను పాడి రైతు సోదరులు, గొర్రెలు, మేకల పెంపకదారులు వినియోగించుకొని తమ పశువులకు వివిధ రకాల వ్యాధుల నుంచి రక్షణ పొందాలని సూచించారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థ డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ... ఇలాంటి శిబిరాలను రైతు సోదరులందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ శిబిరం నందు 27 పశు వులకు గర్భ కోశ వ్యాధుల చికిత్స,157 పశువులకు నట్టల మందులు,సాధారణ చికిత్సలు అందించడం జరిగింది అన్నారు.ఈ శిబిరం లో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం శ్రీధర్ రెడ్డి, డాక్టర్ కె గోపి రెడ్డి, సహాయ సంచాలకులు,బోనగిరి ఏరియా పశు వైద్యశాల, డాక్టర్ చంద్రా రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ బి. వెంకన్న, డాక్టర్. నవీన్ రెడ్డి, మండల పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, పశుమిత్రలు, కార్గిల్ కంపెనీ సుమన్, ఇంటర్వెట్, సుధాకర్, వర్ష గ్రూప్ అభిలాషరెడ్డి, ఫీడ్ బజార్, వేణు,గ్రామస్థులు అశ్వనికుమార్, పకీర్ అంజిరెడ్డి, తోటకూర రవి, మెట్టు నాగిరెడ్డి, పల్లె బాలిరెడ్డీ, తూర్పునూరి నర్సింహా, గలయ్య, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిబ్లక్ పల్లి ప్రభుత్వ పాఠశాలకు దాస్ సేవా సమితి చేయూత

-గ్రీన్ బోర్డ్స్,స్మార్ట్ బోర్డ్స్, బెంచీలు అందజేత



**చౌటుప్పల్.ఆగస్టు 2. ప్రభాత సూర్య :** పోచంపల్లి జిబ్లాక్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ కు చెందిన "దాస్ సేవా సమితి" వారు పాఠశాలకు 40,000 రూపాయల విలువ చేసే రెండు గ్రీన్ బోర్డ్స్, మూడు లక్షల రూపాయలు విలువ చేసే ఐ ఎఫ్ పి స్మార్ట్ బోర్డ్స్, నాలుగు లక్షల రూపాయల విలువ చేసే బెంచిలను విద్యార్థుల సౌకర్యార్థం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి మాట్లాడుతూ... విద్యార్థులకు చేయూతను అందించిన దాస్ సేవా సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. విద్యార్థుల విద్యా వికాసానికి ఇది ఎంతగానో తోడ్పడతాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు కలిముద్దీన్, వెంకట్ రెడ్డి, విజయలక్ష్మి, వేలంగిని మేరీ, నర్సిరెడ్డి, మంజుల, జ్యోతి, నరసింహ, పాఠశాల చైర్మన్ నర్సమ్మ, గ్రామస్తులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

-నాస స్పేస్ కాంటెస్ట్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం
-శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీయం సతీష్




**చౌటుప్పల్.ఆగస్టు 2. ప్రభాత సూర్య :** విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప ఉన్నత చదువులు చదివి శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ సేవలో పాలుపంచుకోవాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులు "స్పేస్ హోటల్ " అనే అంశంపై ప్రాజెక్టు తయారు చేసి నాసా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2024-25 కు తమ పాఠశాల తరఫున విద్యార్థులు పంపించగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు స్పేస్ హోటల్ అనే ప్రాజెక్టుకు విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా బౌన్స్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సతీష్ మాట్లాడుతూ... విద్యార్థులు నూతన ఆలోచనలతో తయారుచేసిన ప్రాజెక్ట్ నాసానిపుణులను ఎంతగానో ఆకట్టుకుని తమ పాఠశాల చెందిన విద్యార్థులు విజేతలుగా నిలవడం సంతోషదాయకమన్నారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమొంటోస్ అందజేసి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్స్ శ్వేతా బౌన్స్, హై స్కూల్ కోఆర్డినేటర్ రఘు వంశీ, అకాడమిక్ డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపీచంద్, నాసా కాంటెస్ట్ ఇంచార్జ్ రమణి పాల్గొన్నారు.

## మర్రిగూడ దావకానను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ

వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలి
ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలి
తల్లి, శిశువు మరణాలను తగ్గించాలి
జిల్లా వైద్య అధికారి డా.పుట్టల శ్రీనివాస్







**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** నల్గొండ జిల్లా వైద్యఅధికారి డాక్టర్. పుట్ట శ్రీనివాస్ శనివారం మర్రిగూడ మండలంలోని 30 పడకల ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించినా, అనంతరం వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి గర్భిణీలకు అందిస్తున్న ఆహారం, టీబీ, ముక్త్ అభియాన్ పురోగతి, డయాలసిస్ సెంటర్ పనితీరు, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై ఆయన పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలని ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు.. ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా కలిసి ఆరోగ్య సూచనలు అందించాలని కోరారు. తల్లి శిశువు మరణాలను తగ్గించాలని అన్నారు. పాము కాటు, తేలుకాటు, కుక్క కాటుకు మందులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ దీపక్, డాక్టర్ శాలిని, ఇతర సిబ్బంది పాల్గొన్నారు...

## 9 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు సస్పెండ్

- ఆరుగురు ఎంపీవోలకు షోకాజులు జారీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ఆగస్టు 02( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా విధులకు హాజరు కాకుండానే హాజరైనట్లు రికార్డులను చూపించి విధులలో నిర్లక్ష్యం వహించిన 9 మంది పంచాయితీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు శనివారం సస్పెండ్ చేశారు. రామన్నపేట, ఆత్మకూరు, చౌటుప్పల్, మోత్కూరు, గుండాల, నారాయణపురం, మండలాలలో పలువురు పంచాయితీ కార్యదర్శులు సస్పెండైన వారిలో ఉన్నారు అదే విధంగా పంచాయితీ కార్యదర్శులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం చేసిన ఆరుగురు మండల పంచాయితీ అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేశారు.

# బీసీ డిక్లరేషన్ పేరుతో మోసగించిన కాంగ్రెస్

మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీలోని మణికొండ భారతీయ జనతా పార్టీ శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కామారెడ్డి డిక్లరేషన్ బిసి డిక్లరేషన్ పై కాంగ్రెస్ కపట నాటకంపై బిజెపి ధర్నా చౌక్ ఇందిరాపార్క్ లో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణికొండ మున్సిపల్ నాయకులు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ పాలకులు బీసీ సామాజికవర్గాన్ని మోసం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బి.రవి కాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వందన నాగేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ జై లక్ష్మి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత అప్పల, సిహెచ్ ఇందిరా, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ సి సంగీత, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ వెంకటాచారి, మధు ఓర్స్, సెక్రెటరీ రేఖ ఆనందరావు, ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బి శివకుమార్, శంకర్ సింగ్, వేణు, మణికొండ మున్సిపాలిటీ జనరల్ సెక్రెటరీ శివరాం రెడ్డి, శ్రీనివాస్, మున్సిపాలిటీ కోశాధికారి వై యాదయ్య, బి శివ కుమార్, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## వర్తక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 02(ప్రభాత సూర్య)** నారాయణపురం మండల కేంద్రంలో వర్తక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగరి రఘు, ప్రధాన కార్యదర్శి పాలకుర్ల యాదయ్య, ఉపాధ్యక్షులుగా శికిలమెట్ల వెంకటేశం, కోశాధికారిగా ఇడుకుల్ల సురక్షితం, సహాయ కార్యదర్శిగా తెలంగాణ బిక్షం, కార్యవర్గ సభ్యులుగా రసాల యాదయ్య, ఇడుకుల్ల ప్రేమ్ చందర్, ఉప్పల వెంకటేష్, చిలువేరు శంకర్ చిలువేరు, రమేష్, గౌరవ అధ్యక్షులుగా మురారిశెట్టి వెంకటయ్య, గౌరవ సలహాదారులుగా మొగుదాల సత్తయ్య, చిలువేరు అంజయ్య, చిలువేరు బిక్షం (లారీ) ఎన్నికయ్యారు.

## గుడిసెల శ్రీరాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**రాజపేట, ఆగస్టు 02( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందిన గుడిసెల శ్రీరాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 5000 రూపాయలు ఆర్థికసాయం గా అందజేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కొలనుపాక రాజు, కిష్టయ్య, యువజన అధ్యక్షుడు బూడిద శిరీష్, చామకూర మదారు, చామకూర వీరస్వామి, గోడిసెల శ్రీరాములు, భీమగాని సురేష్, గడ్డం సాయి, మోత్కూపల్లి బాలకృష్ణ, తండ వెంకటేష్, మార్క శివ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పారిశుధ్య నిర్వాహణకు ప్రత్యేకంగా కృషి చేస్తాం

కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పారిశుధ్య నిర్వాహణకు ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా 18వ డివిజన్ లోని మంచన్ పల్లిలో తడి చెత్త, పొడి చెత్త, హానీకారక చెత్తపై కాలనీ ప్రజలకు కమీషనర్ బి.శరత్ చంద్ర అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వాహణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈఈ వీ.రాజ్ కుమార్, ఐసీ ఎస్ఐ జీ.వెంకట్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ వెంకటప్ప, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించే ఆర్థిక సాయం అందజేసిన

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్

**రాజపేట, ఆగస్టు 02( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గుడిసెల శ్రీరాములు ఇటీవల తాడిచెట్టి పై నుండి పడి మరణించాడు వారి కుటుంబాన్ని పరామర్శించిన పదివేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన ఆలేరు మాజీ శాసనసభ్యుడు బూడిద బిక్షమయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పిటిసి గోపాల్ గౌడ్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధుల భాస్కర్ గౌడ్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్, దూది వెంకటాపురం, గ్రామ శాఖ అధ్యక్షులు కొలనుపాక రాజు, నేరెళ్ల మల్లేష్, కిష్టయ్య, స్వామి, రాజు,మదర్ గౌడ్, వీరస్వామి, వెంకటయ్య, సురేష్ గౌడ్, శిరీష, అగ్నేష్ బుగ్గల విష్ణు, మోత్కుపల్లి బాలకృష్ణ, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు



# పెన్షన్ కోసం వృద్ధుల అవస్థలు

పనిచేయని పెన్షన్ యంత్రాలు

సాయంత్రం వరకు ఎదురు చూస్తూ నిరాశతో వెను తిరుగు

**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** వృద్ధాప్యంలో పెన్షన్లపై ఆధారపడి జీవిస్తున్నవారు అనేక మంది ఉన్నారు. పెన్షన్ కోసం ఎండలో సాయంత్రం వరకు పడికాపులు కాస్తూ నిరాశతో వెనుతిరిగి వెళ్తున్నారు.. నల్గొండ జిల్లా, మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో వృద్ధులు, దివ్యాంగులు పింఛన్ల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకూ పోస్ట్ ఆఫీస్ ల ముందు పడిగాపులు కాస్తు అవస్థలు పడుతున్నారు. పోస్ట్ ఆఫీస్ ల ముందు పెన్షన్ లబ్ధిదారులు ఉదయం నుంచే ఎదురు చూస్తూ ఎండలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. .వృద్ధులకు, దివ్యాంగులకు వేలిముద్రలు, ఐరీష్ పడకపోవడంతో పింఛన్లు అందక ఇబ్బందులు పడుతున్నారు ..దీంతో లబ్ధిదారులు అధికారులను తిట్టుకుంటూ ఉసూరుమని వెళ్ళిపోతున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి తక్షణమే పరిష్కరించాలని మద్యదారులు కోరుతున్నారు...



## భావన ఋషి కాలనీలో స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్న బ్రైట్ వండర్ ట్యూటోరియల్స్

ఒకరికొకరు బ్యాండ్లు కట్టుకుని స్నేహపూర్వక శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు

స్నేహం విలువను అందరికీ చాటి చెప్పిన బ్రైట్ వండర్ ట్యూటోరియల్స్ కార్యక్రమం

**గండిపేట్ : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి కాలనీ లోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో, బ్రైట్ వండర్ ట్యూటోరియల్స్ ఆధ్వర్యంలో శనివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు స్నేహితుల బ్యాండ్లు కట్టుకుంటూ, స్నేహపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల మధ్య ఆనందం వెల్లివిరిసింది. కార్యక్రమంలో భాగంగా స్నేహితుల మధ్య ఉన్న విలువ, స్నేహ భావనపై చిన్న వివరణాత్మక చర్చను జరిపారు. ఈ సందర్భంగా ఏర్వ కుమారస్వామి, గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, "స్నేహం అనేది జీవితాన్ని మారుస్తుంది. ఈ చిన్న వయసులోనే స్నేహతత్వం యొక్క అసలు విలువను పిల్లలకు అర్థం చేసుకోవడం చాలా అవసరం. మంచి స్నేహితుల ద్వారా మంచి లక్ష్యాల వైపు సాగగలుగుతాం అని పేర్కొన్నారు. పిల్లల ఉత్సాహాన్ని చూస్తూ టీచర్లు అభినందనలు తెలిపారు. చివరగా, పాల్గొన్న విద్యార్థులకు చాక్లెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామల యాదయ్య , అదేట్ల బాలు, మేకం దివ్య, అక్కం భార్గవి, ఇంజమూరి అశ్విత విద్యార్థులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు అమృత సమానం



తల్లిపాల వారోత్సవాల్లో ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజా ఆరోగ్య మేనేజర్ కె. గౌరీ

**గండిపేట్ : సూర్య ప్రతినిధి** ప్రతి తల్లి పుట్టిన తన శిశువుకు ఇచ్చే తల్లిపాలు ఆ బిడ్డ ఆరోగ్య ఎదుగుదలకు పునాదులని శివరాంపల్లి లోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజా ఆరోగ్య విభాగం మేనేజర్ కె. గౌరీ తెలిపారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలలు ఆ పై తల్లి పాలు పట్టడం శ్రేయస్కరమని ఆమె చెప్పారు. శనివారం మార్కండేయనగర్ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బస్తీ దావఖానలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మహిళలను ఉద్దేశించి పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ మాట్లాడుతూ నవజాత శిశువుకు తల్లి పాలు ఒక దివ్య ఔషధంగా పని చేస్తాయని, ముర్రు పాలు శిశువుతో రోగ నిరోధక శక్తిని ఉత్పత్తి చేస్తాయన్నారు. కొందరు తల్లులు బిడ్డకు పాలు ఇవ్వడానికి ఇష్టపడరని, వారి అందానికి ప్రాధాన్యత ఇస్తుంటారని, అలాంటి వారికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని సూచించారు. అమృతం లాంటి పాలను బిడ్డకు ఇవ్వకపోతే తల్లి అనారోగ్య సమస్యలు ఎదుర్కొక తప్పదని ఆమె చెప్పారు. అంతకు ముందు అంగన్వాడీ టీచర్ చెల్లా రత్నం ఆకు కూరలు, కూరగాలయు, పప్పు దినుసులు, చిరుధాన్యాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆకు కూరలు, కూరగాయాలు, చిరుధాన్యాలు, పప్పు దినుసులతో కూడిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. ప్రేమాదేవి, ఆశావర్కర్లు మంగ, మణేమ్మ, లక్ష్మీ, రేణుక తదితులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత చేపట్టే 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలి




రాంకోటి ప్రజాపతి

**నల్గొండ ఆగస్టు 2 ప్రభాత సూర్య** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ ను తక్షణమే అమలు చేయాలని యునైటెడ్ పూలే ఫ్రెంట్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ రాంకోటి ప్రజాపతి,రాచమల్ల బాలకృష్ణలు డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు సాధనకై తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ప్రంట్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5, 6,7 తేదీల్లో ఇందిరా పార్కు వద్ద కల్వకుంట్ల కవిత చేపట్టే 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు కాబోయే ముఖ్యమంత్రులమని చెప్పుకునే జిల్లా మంత్రులు, ఎంపీలు బీసీ రిజర్వేషన్ పై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు.బీసీలంతా నల్లగొండ జిల్లాలో రెడ్డిలను గెలిపించుకున్నారని వారు ఇప్పటికైనా బీసీల రిజర్వేషన్ కోసం ప్రశ్నించాలని లేని పక్షంలో బీసీల చేతుల్లో భూస్థాపితం తప్పదని గుర్తు చేశారు.అడుగున ఉన్న బీసీ బిల్లులు పార్లమెంట్లో, అసెంబ్లీలకు పంపి 9వ షెడ్యూల్లో చేర్చిన ఘనత కల్వకుంట్ల కవితకే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరిత కుట్రలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆపాలని చూస్తుందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు సాధనకై బీసీలు అంత ఏకమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వెలుగు శంకర్, దళిత సంఘం రాములు, యాదవ సంఘం దోటి గణేష్,పగిళ్ల భాస్కర్,విశ్వకర్మ సంఘం శ్రీనివాస చారి,నరేష్,కుమ్మర సంఘం జిల్లా నాయకులు నగేష్, సంధ్యారాణి, మంజుల,తదితరులు పాల్గొన్నారు.

## పీ ఏ సి చైర్మెన్ గాంధీ ని కలిసిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అసోసియేషన్ కు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను ఆరెకపూడి గాంధీ శాలువా లతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలకు ట్రేడ్ లైసెన్స్ సహా ఇతర ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై సుదీర్ఘంగా గాంధీ తో చర్చించారు. సందర్భంగా గాంధీ మాట్లాడుతూ స్నేహపూర్వకంగా స్పందించి, నూతనంగా నియమితమైన అసోసియేషన్ కార్యవర్గానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు , అభినందనలు తెలియచేస్తున్నాననీ అన్నారు. నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నావంతు శాయశక్తులా కృషి చేస్తానని, మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు, నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు ఏ.ఆర్. పవన్ కుమార్, కార్యదర్శి పి. త్రిమూర్తులు, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అసోసియేషన్ నాయకులు పి. అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, గాయం భీష్మా రెడ్డి, బరుసు వెంకటేశ్వరరావు, బండా నరేంద్రబాబు, ఎన్.ఎస్. రావు, కే.శ్రీనివాసరావు శ్రీనివాస్ శంకర్, డి. విజయ్ కుమార్ , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కర్నె రవికి నివాళులర్పించిన

మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**సంస్థాన్ నారాయణపురం:, ఆగస్టు 02(( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కర్నె రవికుమార్ 30వ వర్ధంతి వేడుకలను ఆయన స్మారకం వద్ద ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,ఆయన కుటుంబ సభ్యులు విచ్చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీహరి, ఏర్పుల అంజమ్మ, నాయకులు రాచకొండ రవి, కొండగిరి, శ్రీరాములు నరసింహ, వడ్డేపల్లి రాములు సాగర్, పాశం కృష్ణ, తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, ఉప్పల శ్రీను, గుండమల్ల సతీష్, చిలువేరు ముత్యాలు, వెంకులు, శంకర్,ఎర్రోళ్ల లింగస్వామి, బొమ్మనగొని రమేష్, పత్రికా విలేకరులు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చందన పాఠశాలలో డ్రాయింగ్ పోటీలు



**చౌటుప్పల్. ఆగస్టు 2. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని చందన పాఠశాలలో శనివారం 6 వ తెలంగాణ స్టేట్ లెవెల్ డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ డ్రాయింగ్ కాంపిటీషన్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో చందన స్కూల్ విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్స్, నగదు బహుమతిని గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి తెలిపారు. చిత్రకళ పోటీలో విజేతలు నిలిచిన విద్యార్థులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, ఉపాధ్యాయులు కే స్వప్న, పద్మ ,అర్చన ,జగదీశ్వరి, జి స్వప్న ,కవిత ,దీప, లావణ్య తేజ ,ఉష తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**రిజర్వేషన్ల అమలుకు కేంద్రమే అడ్డు**

**బీసీ బిల్లు, ఆర్డినెన్సు ఆమోదంలో జాప్యానికి నిరసనగా 5,6,7 తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా**

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**




**మంథని :** బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వం మాత్రం అడ్డుపడుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం మల్హార్ మండల కేంద్రంలోని తాడిచెర్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పాత్రికేయులతో మాట్లాడుతూ వెనక బడిన తరగతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని కొనియాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ లో బిల్లు పాస్ చేసి అమోదం కోసం రాష్ట్రపతి కి పంపించినప్పటికీ ఇప్పటి వరకు ఆమోదం లభించలేదన్నారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ కోసం కేబినెట్ లో నిర్ణయించి ఆర్డినెన్సు తెచ్చినప్పటికీ ఇంకా గవర్నర్ ఆమోదం లభించలేదని తెలిపారు. కేంద్రం లో ఉన్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలకు బీసీ రిజర్వేషన్ లపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీ బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీసీ బిల్లు, ఆర్డినెన్సు ఆమోదంలో జాప్యానికి నిరసనగా 5,6,7 తేదీలలో ముఖ్యమంత్రి అధ్యక్షతన దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయించామని , గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అప్పుడు బీసీ రిజర్వేషన్ చట్టం చేయకుండా ఇవాళ మొసలి కన్నీరు కారుస్తు రాజకీయ లబ్ధి కోసమే నింద ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వారికి బీసీ రిజర్వేషన్ ల పట్ల చిత్త శుద్ధి ఉంటె డిల్లీ లో జరిగే ధర్నాలో పాల్గొని బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం తమతో కలిసి రావాలని డిమాండ్ చేశారు. తాడిచెర్ల గ్రామానికి చెందిన దళిత సోదరుడు దండు రమేష్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఆర్ ఈ జి ఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియమించడం దళితులకు దక్కిన గౌరవం అన్నారు. ఈ సందర్భంగా దండు రమేష్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్హాల్ రావు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయిత రాజి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశం

**సిద్దిపేట :** మహిళల రక్షణకు పెద్దపీట ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తాంమహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్ లలో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట జిల్లా షీటీమ్ బృందాలు..బాలికలు, మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లేర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 7/2025, జులై నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు: సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసాజిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా.ఈవిటీజర్స్ 43 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి, 43 ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.హాట్స్పాట్ 50,షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 315 సార్లు సందర్శించడం జరిగింది.షీ టీమ్స్ 64 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది.సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్,ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్



మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్దిపేట భరోసా సెంటర్.మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహయ సహకారాలు పొందవచ్చని సూచించారు.స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో, గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు జులై నెలలో 28 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 22,కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు

# రాజకీయ లబ్ధి కోసమే 'ఆపరేషన్ సింధూర్'

**తమ్మినేని వీరభద్రం**




**కొత్తగూడెం :** ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌పై చేసిన దాడిని బీజేపీ తన రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుందని, పెహల్గాం దాడిలో పాల్గొన్న వాళ్లలో ఎంత మంది పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపారో కేంద్ర ప్రభుత్వం చెప్పలేకపోతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ పై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రం వద్ద సరైన సమాధానం లేదన్నారు. ప్రధాని మోదీ తన అనుకూల మీడియాతో ప్రపంచానికి అబద్ధాలు వల్లెవేశారని కానీ అంతర్జాతీయ ఛానెల్లు భారత ప్రభుత్వ మీడియాను అవహేళన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ హిందూ ? ముస్లింలను రెచ్చగొడుతూ వక్ర బుద్ధిని చూపిస్తున్నాయని దుయ్యబట్టారు. భారత్ ? పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రచారం చేసుకుంటుంటే అది నిజామా? అబద్దమా? అని విపక్ష సభ్యులు అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఇది మోదీ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగాట్రంప్ మోదీకి మిత్రుడైనప్పటికీ 25 శాతం టారిఫ్ వేయడంలో వెనుకంజ వేయడం లేదన్నారు. ప్రస్తుతం బ్రిటన్‌తో జీరో టారిఫ్ తో మోదీ ఒప్పందం చేసుకున్నారని, ఇది భవిష్యత్‌లో వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, వస్తువులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఓటర్ల తొలగింపు పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని, ఈసీ, బీజేపీ వ్యవహరిస్తున్న తీరును సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారని, ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రస్తుతం ఒంటరిగా వెళ్లే ఆలోచనలో ఉన్నామని, అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యత తీసుకోవాలిసీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని, ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుత ప్లాన్‌తో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ తో భద్రాచలం కు తీవ్ర ముప్పు పొంచిఉందని, భద్రాద్రి దేవాలయం కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని నిజమైన అర్హులకే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై బీజేపీ దృష్టి సారించి అమలు పరిచే విధంగా కేంద్రంపై బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఒత్తిడి తేవాలన్నారు.సీతారామ ప్రాజెక్ట్ కు జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఇప్పటికీ నాలుగు సార్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారని ఎద్దేవా చేశారు. పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్ట్ నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా రైతులతో కలిసి అవసరమైతే ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవి కుమార్, జిల్లా కార్యదర్శి మెచ్చ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, ఏ జే రమేశ్, ఎం.జ్యోతి, కారం పుల్లయ్య, ఎం బీ.నర్సారెడ్డి, లక్కి బాలరాజు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



**పెబ్బేరు ఆగస్టు 2 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో. వన మహోత్సవం పరిష్కరించుకుని అధ్యాపకులు. సిబ్బంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు కలసి కళాశాల మైదానంలో, వివిధ రకాల పండ్ల చెట్లను, పూల మొక్కలను, నాటడం జరిగింది. ఇన్చార్జి ప్రిన్సిపాల్. ఓబుల్ రెడ్డి. మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాల మైదానంలో చెట్లను నాటడం వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని. చక్కటి వాతావరణం తో పాటు, మంచి ఆక్సిజన్ లభిస్తుంది, పచ్చని చెట్ల వల్ల మనమందరం ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆయా సీజన్లో మంచి పండ్లు కాస్తాయని వాటిని తినడం వల్ల మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని ఆయన తెలిపారు. చెట్లు కళాశాల ప్రాంగణంలో ఉండడం మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోడానికి నీడనిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. అధ్యాపకులు కృష్ణకుమారి, హనుమంత్ రెడ్డి, కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, జాకీర్ హుస్సేన్, వెంకటలక్ష్మి, శిల్ప, బోధ నేతర సిబ్బంది కరుణాకర్, విమలాదేవి, వెంకటేష్, మద్దిలేటి, వేణు విద్యార్థులు పాల్గొన్నారు

## మహిళా యోగ పోటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** సిద్దిపేట పట్టణం లో విపంచి కళానిలయం లో జరిగిన మహిళా యోగ పోటీ కార్యక్రమమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతుకరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులను తెచ్చింది. మన రోజూవారి దినచర్యలో మార్పు ఉండాలి, ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని కరోనా ప్రపంచానికి నేర్పించింది. అభివృద్ధి అంటే నాలుగు కాలేజీలు, నాలుగు రోడ్లు, నాలుగు స్టేడియంలు కట్టడం కాదు ప్రజల జీవన ప్రమాణాలు మారాలి. ఆరోగ్య సిద్ధిపేటే..అభివృద్ధి సిద్ధిపేట ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అది అభివృద్ధి ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కూడా అభివృద్ధిలో భాగమే. పెద్దలు ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు. లక్షలు ఖర్చుపెట్టి హాస్పిటల్లో నయం చేసుకునే కన్నా స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోండి. పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడటం మానేసారు. ఆన్లైన్ గేమ్స్ మొదలు పెట్టారు. ఇవ్వాళ తల్లులు కూడా పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇవ్వడం పిల్లలకు అన్నం తినిపించడం ఈజీ అయ్యింది కానీ అది మంచిది కాదు.యోగా మనలో మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని, మన శరీరాన్ని బాగా ఉంచుకోవచ్చు మంచం మీద పడ్డాక ఎంత బాధ పడ్డా ఎం కాదు అందుకే తప్పకుండా అందరూ యోగా చేయడం నేర్చుకోవాలి ప్రతిరోజూ అవుట్ డోర్స్ గేమ్స్ ఆడాలి.జంక్ ఫుడ్ తినవద్దు మితమైన ఆహారం అమితమైన ఆరోగ్యం వాకింగ్ యోగా లాంటివి అవసరం పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా అవసరం కాబట్టి గేమ్స్ లాంటివి ఆడించాలి. జీవితంలో ఒడిదొడుకులు నేర్చుకుంటారు యోగా, గేమ్స్ వల్ల ఓటమిని జీర్ణించుకునే శక్తి వస్తుంది ఆన్ లైన్స్ గేమ్స్ ఆడకండి. సిద్ధిపేట ఈరోజు జాతీయ స్థాయిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన వారిని అభినందిస్తున్నాను మీకు నా సహకారం ఎల్లపుడూ ఉంటుందిఎందుకంటె ఆరోగ్యం ఉంటె అందరూ బాగుంటారు.

## నిరాశ్రయ వృద్ధునికి కొండంత భరోసా

**రామగుండం :** గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన కోదండ రామాలయం, సింగరేణి ఏరియా హాస్పిటల్ ఎదురుగా నిరాశ్రయుడైన 80 ఏళ్ల కురువృద్ధుడు మల్లయ్య ఎలాంటి దిక్కు లేక మొక్కజొన్న పొత్తులు కాల్చి అమ్ముకొని జీవనం పోషించుకుం టున్నాడు. విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా కురువృద్ధుడు మల్లయ్య ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తన జీవనోపాధికి కంకుల అమ్ముకుని జీవిస్తున్న దీన పరిస్థితిని అర్థం చేసుకొని పలువురు పుర ప్రముఖుల మధ్య శనివారం ఎండకు వానకు రక్షణగా తన మొక్క జొన్నపొత్తుల అమ్మకనీ విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తద్దనే సదుద్దేశంతో పెద్ద గొడుగును అందజేశారు. ఈ సందర్భంగా వారు 80 ఏళ్ల కురువృద్ధుడు పడుతున్న జీవన ఉపాధి విషయంలో ఇబ్బందులను తెలుసుకున్న భరోసా నసీమా ద్వారా కోదండ రామాలయంలో కొలువై ఉన్న ఆ దేవుడే సంకల్పించి కురువృద్ధుడు మల్లయ్యకు గొడుగు అందజేయించాడని, ఆ దేవుడు నిసహాయులకు చేసే సేవ రూపంలోనే ఉన్నాడని, నిస్సహాయులకు సేవలందిస్తున్న భరోసా స్వచ్ఛంద సంస్థ వారు మరింత ముందుకు వెళ్లాలని, ఆ కోదండ రాముని దయతో భరోసా స్వచ్ఛంద సంస్థ వారికి ఆర్థిక వనరులు చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమాతో పాటు సంఘ సేవకులు కటుకు ప్రవీణ్, బొల్లం మధుబాబు, కళ్యాణ్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో ఘనంగా హౌస్ ప్రారంభ వేడుకలు

**కరీంనగర్ :** స్థానిక అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ లో హౌస్ ప్రారంభ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పారమిత పాఠశాలల చైర్మన్ డా॥ ఈ .ప్రసాదరావు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు గృహాల వారిగా పతాక ఆవిష్కరణ, క్రీడా ప్రమాణ స్వీకారం, అద్భుతమైన మార్చ్ పాస్ట్‌తో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం హౌస్ ప్రారంభ వేడుకలు లలో భాగంగా విద్యార్థులను ధ్యానచంద్ , ఆర్యభట్ట, సి.వి.రామన్ , చాణక్య గృహాలుగా విభజించి , ఈ గృహ ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా చైర్మన్ డా॥ ఈ.ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమూహచేతన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందనీ, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఇది బాగా దోహద పడుతుందని పారమిత పాఠశాలల్లో గత 30 ఏళ్లుగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నాం అని పేర్కొన్నారు. హెడ్ బాయ్ ,హెడ్ గర్ల్ ప్రతీ గృహానికి క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్, అసెంబ్లీ , సిసిఏ,స్పోర్ట్స్ క్యాప్టెన్ లను ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారనీ, ఈ గృహాలలోని విద్యార్థులు బృందాలు గా ఏర్పడి సాంస్కృతిక అంశాలు,క్రీడా అంశాలలో పోటీ పడడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన , వి.యు. యం.ప్రసాద్ , వినోద్ రావు ,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ హౌస్ కన్వీనర్ కె.శ్రీనివాస్ ,పి.ఈ. టీ లు జెట్టి శ్రీనివాస్ ,టి.శ్రీధర్ ,అశోక్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సంజయన్న రాఖీ

**కరీంనగర్ :** మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో శనివారం పోస్టర్ విడుదల చేసారు.అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు. మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా,సమాజం లో అనుబందాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు. అనుబందాలను గుర్తుచేసుకునే విదంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు.


# పరువాలతో కైపెక్కిస్తున్న ప్రియాంక జవాల్కర్





## షారూఖ్ ఖాన్‌కి నేషనల్ అవార్డ్ .. అల్లు అర్జున్ క్రేజీ రియాక్షన్

శుక్రవారం సాయంత్రం 71వ జాతీయ అవార్డులు ప్రకటించగా, ఇందులో తెలుగు సినిమాలు కూతా సత్తా చాటాయి. వివిధ విభాగాల్లో పలు తెలుగు చిత్రాలు, కళాకారులు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'భగవంత్ కేసరి' అవార్డు గెలుచుకుంది.ఉత్తమ యాక్షన్ డైరెక్షన్ కేటగిరిలో 'హనుమాన్' చిత్రం ఎంపికైంది. ఉత్తమ బాలనటిగా డైరెక్టర్ సుకుమార్ కుమార్తె సుకృతివేణి (గాంధీ తాత చేటు) ఎంపికయ్యింది. ఉత్తమ గీత రచయిత అవార్డు 'బలగం' సినిమాకు దక్కింది . ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ అవార్డు 'బేబీ' సినిమాకు గాను సాయి రాజేష్ కు గౌరవం దక్కింది. ఉత్తమ గాయకుడిగా పీవీఎన్ఎస్ రోహిత్ (ప్రేమిస్తున్నా పాట) ఎంపికయ్యారు. ఈ అవార్డులు ప్రకటించగానే సినీ పరిశ్రమ నుంచి పలువురు ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు ప్రముఖులు విజేతలకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక తాజాగా అల్లు అర్జున్ 71వ జాతీయ అవార్డుల్లో విజయం సాధించిన వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు పరిశ్రమకి ప్రాతినిధ్యం వహిస్తూ అవార్డులు గెలిచినవారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన బన్నీ, హిందీ చిత్ర పరిశ్రమలో అవార్డులు పొందినవారిని కూడా అభినందించారు. ఉత్తమ నటుడిగా అవార్డు గెలుచుకున్న షారుక్ ఖాన్ మరియు విక్రాంత్ మస్సే లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. 33 ఏళ్ల కెరీర్‌లో మరో మైలు రాయి చేరిందని, ఇందుకు కారణమైన అట్లీకి కూడా బెస్ట్ విషెస్ అని బన్నీ పేర్కొన్నాడు. విక్రాంత్ మస్సే నటించిన '12%ష్త్ర% ఫెయిల్' తనకు ఎంతో ఇష్టమైన సినిమా అని తెలిపారు. ఉత్తమ నటి అవార్డు అందుకున్న రాణీ ముఖర్జీ కి అభినందనలు చెప్పారు. ఈ మేరకు అల్లు అర్జున్ వరుసగా ట్వీట్లు చేస్తూ తన సంతోషాన్ని పంచుకున్నారు. తెలుగు సినిమా ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలబెట్టిన ఈ అవార్డులు, ఇండస్ట్రీలో అందరికీ గర్వకారణంగా మారాయి. కాగా, బన్నీ కూడా పుష్ప చిత్రానికి గాను నేషనల్ అవార్డ్ అందుకున్న విషయం తెలిసిందే.




## జపాన్‌లో నాగ్ క్రేజ్ మామూలుగా లేదు.. ఇప్పుడు అక్కినేని ఫ్యామిలీ చిత్రం రీరిలీజ్‌కి రెడీ..!

బాహుబలి, వంటి సినిమాల రాకతో మన ఇండియన్ సినిమాలకి దేశ విదేశాలలో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా జపాన్‌లో అయితే తెలుగు సినిమా ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసే వారు వేలల్లోనే ఉన్నారు. మన సౌత్ హీరోలు రజనీకాంత్, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్,అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి వారికి రోజు రోజుకి ఫ్యాన్ ఫాలోయింగ్ పెరుగుతూ పోతుంది. ఇప్పుడు ఆ లిస్టులో మన కింగ్ నాగార్జున కూడా చేరిపోవడం విశేషం. అక్కడ నాగ్ సినిమాలు ఒక్కటి విడుదల కాకపోయిన కూడా నాగ్‌కి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడడం అందరిని ఆశ్చర్యపరుస్తుంది. ఐదేండ్ల క్రితం రణభీర్ కపూర్, అలియా భట్ జంటగా వచ్చిన భారీ చిత్రం బ్రహ్మాస్త్రలో నాగార్జున ఓ కీలక పాత్ర పోషించాడు. ఈ చిత్రం నాడు జపాన్‌లో విడుదలై మంచి విజయం సాధించిన క్రమంలో హీరో, హీరోయిన్స్‌తో పాటు నాగ్‌కి కూడా ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఇటీవల కుబేర సినిమా ఓటీటీలో రిలీజ్ అవగా ఈ చిత్రాన్ని చూసిన అక్కడి ఫ్యాన్స్ నాగ్ సామ అంటూ ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు. జపనీస్ సంస్కృతిలో 'సామ' అనే పదం దేవుళ్లు, రాజులు వంటి గౌరవనీయుల వారి పేరు పక్కన ఉపయోగిస్తారు.ఇప్పుడు నాగార్జునకు జపాన్ ప్రజలు ఇచ్చే గౌరవం ఎంత స్థాయిలో ఉందో చెప్పేందుకు ఇదే ఒక ఉదాహరణ. జపాన్ ప్రజల్లో నాగార్జునకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ చూసి 'మనం' సినిమాను అక్కడ రీ రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక 'మనం' రీ-రిలీజ్ సందర్భంగా, థియేటర్‌కి వచ్చే జపాన్ అభిమానులతో వర్చువల్ వీడియో కాల్ ద్వారా నాగార్జున మాట్లాడనున్నారు. జూమ్ లేదా గూగుల్ మీట్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇది జపాన్ ఫ్యాన్స్‌కి ఓ మరిచిపోలేని అనుభూతి అవుతుందని చిత్ర బృందం భావిస్తోంది. అయితే ఆగస్ట్ 8న మనం చిత్రాన్ని రీరిలీజ్ చేయబోతున్నట్టు తెలుస్తుంది. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక 'కుబేర' విజయానంతరం నాగార్జున ఆగస్టు 14న విడుదల కాబోతున్న 'కూలీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమాలో ఆయన మాస్ యాక్షన్ లుక్‌లో విలన్ పాత్రలో కనిపించనున్నారు. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే ఈ సినిమాలో ఆయన పాత్ర సూపర్ స్టార్ రజనీకాంత్‌కు ధీటుగా ఉంటుందన్న ప్రచారం టాలీవుడ్‌లో జోరుగా నడుస్తోంది.

## 'కింగ్డమ్' పార్ట్ 2 అద్భుతంగా ఉండబోతుంది

పదేళ్ల క్రితం నేను ఎవరనేది ఎవరికీ తెలియదు. కానీ ఇప్పుడు ఈ స్తాయిలో ఉన్నాను. అదే నాకు గొప్ప విషయం. ఇన్ని కోట్ల మందిలో ఈ అవకాశం నాకు మాత్రమే దొరికింది. అది చాలు. ఈ స్థాయికి వచ్చినందుకు ఏదో ఒకటి చేయకపోతే అర్థం ఉండదు. అందుకే అర్జున్ రెడ్డికి వచ్చిన బెస్ట్ యాక్టర్ అవార్డుని వేలానికి వేసి ఓ మంచి పనికి ఉపయోగించాను. నెగెటివిటీని నేను పట్టించుకోను. నా చుట్టు ఉన్నవారితో పాటు అభిమానుల్లోనూ పాజిటివిటీ నింపాడానికే ప్రయత్నిస్తాను' అన్నారు హీరో విజయ్ దేవరకొండ. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'కింగ్డమ్' జులై 31న విడుదలై మంచి టాక్‌తో దూసుకెళ్తుంది. ఈ నేపథ్యంలో ఆయన తాజాగా మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. కింగ్డమ్ సినిమాకు వస్తున్న స్పందన పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాలలో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు, అభిమానులు ఈ సినిమాపై కురిపిస్తున్న ప్రేమనే నా దృష్టిలో బెస్ట్ కాంప్లిమెంట్. వాళ్ళకి సినిమా నచ్చడం ఎక్కువ సంతృప్తిని ఇస్తుంది. చాలా రోజుల తరువాత అభిమానుల కళ్ళల్లో ఆనందాన్ని చూశాను. మొదటి షో పూర్తవ్వగానే చాలామంది ఫోన్లు చేసి 'మనం హిట్ కొట్టినం' అని చెప్తుంటే మాటల్లో చెప్పలేనంత ఆనందం కలిగింది. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్డమ్ విడుదలకు ముందు మాక్కూడా ఆలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగింది. గౌతమ్(దర్శకుడు) కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు. ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించుకున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.